





తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

జిల్లాల అనుబంధం








•సంపుటి : 4 •సంచిక : 204 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ బుధవారం 21 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# కేసీఆర్ ఇమేజ్‌ను మొత్తంగా దెబ్బతీసిన హైడ్రా



**అక్షర విజేత తెలంగాణ :** మాటలు కాదు కేవలం యాక్షన్ అన్నట్లుగా వ్యవహరిస్తే ఎలా ఉంటుంది? దశాబ్దాల తరబడి అక్రమ నిర్మాణాలతో చెరువులు.. కుంటలు.. అది ఇది అన్న తేడా లేకుండా ప్రతి దానిని కబ్జా చేసేసే కబ్జాగాళ్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే హైదరాబాద్ మహానగరంలో.. ఇప్పుడు అలాంటి వారి లెక్కలు తేల్చేలా హైడ్రా అనే వ్యవస్థను తీసుకొచ్చిన రేవంత్ సర్కారు.. అక్రమార్కులకు చుక్కలు చూపిస్తోంది. హైదరాబాద్ మహానగర నీటి వనరులుగా ఉండాల్సిన చెరువుల్ని కబ్జా చేసేసి.. వాటిని పూర్తిగా ధ్వంసం చేసిన వైనంపై గత ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవటానికి దమ్ము.. ధైర్యం సరిపోలేదు. అందుకు భిన్నంగా రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన ఎనిమిది నెలల్లోనే తన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయటమే కాదు.. ఊహించని సన్నివేశాలతో తన సత్తా చాటుతున్న రేవంత్.. సమ్ థింగ్ స్పెషల్ గా మారారు.

తాను చెప్పే మాటలకు తగ్గట్లే చేతల్లో చేసి చూపిస్తున్న వైనం రేవంత్ కు సరికొత్త ఇమేజ్ ను తెచ్చి పెడుతోంది. హైడ్రా అనే వ్యవస్థను తెర మీదకు తీసుకురావటమే కాదు.. పేపర్ పులిగా కాకుండా అసలుసిసలు పులి అన్న రీతిలో వ్యవహరిస్తూ.. అక్రమ నిర్మాణాల్ని తుక్కుతుక్కుగా కొట్టేస్తున్న వైనం సంచలనంగా మారింది. హైడ్రా పని తీరుతో గులాబీ బాస్ కేసీఆర్ ఇమేజ్ ను దారుణంగా దెబ్బ తీసిందని చెబుతున్నారు. వేలాది పుస్తకాలు చదివిని మేధావిగా తనను తాను చెప్పుకునే కేసీఆర్.. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొత్తల్లో హైదరాబాద్ మహానగరం మీద రివ్యూ చేయటాన్ని గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఉంది.

వ్యవస్థల్ని ధ్వంసం చేస్తూ.. ప్రభుత్వ భూముల్ని.. స్థలాల్ని.. పార్కుల్ని.. రోడ్లను.. నాలాల్ని.. చెరువుల్ని.. కుంటల్ని ఇలా అన్నింటిని కబ్జా చేసేశారని.. వర్షం పడితే చాలు నగరం ఆగమాగం అవుతుందని.. అలాంటి వారి అంతు చూసేందుకు తమ ప్రభుత్వం చర్యలు చేపడుతుందంటూ ఒక గంట పాటు విలేకరుల సమావేశంలో ఆగ్రహావేశాల్ని వ్యక్తం చేసిన కేసీఆర్.. తన పదేళ్ల పాలనలో హైదరాబాద్ మహానగర స్వరూపాన్ని కించిత్ మార్చింది లేదు. మాటలే తప్పించి చేతలు లేకపోవటం ఒక ఎత్తు.. పదేళ్ల పాలనలో మహానగరంలోని పలు చెరువుల్ని కబ్జా చేసేసి భారీ నిర్మాణాలు చేపట్టిన దుస్థితి నెలకొంది. అయినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకున్నది లేదు.

ఇదిలా ఉంటే.. రేవంత్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత కబ్జాగాళ్లకు చుక్కలు చూపించే సరికొత్త వ్యవస్థను హైడ్రా పేరుతో ఏర్పాటు చేయటమే కాదు.. కబ్జాగాళ్ల భరతం పట్టేందుకు గత ప్రభుత్వాలు ఎక్కడైతే తప్పులు చేశాయో.. వాటి లెక్కల్ని సరి చేసేలా వ్యవహరిస్తున్నారు. పెద్ద మాటల హడావుడి లేకుండా.. చేతల్లో ఇంతలా చేస్తున్న రేవంత్ సర్కారు తీరుతో కేసీఆర్ ఇమేజ్ భారీగా డ్యామేజ్ అవుతున్నట్లుగా చెబుతున్నారు.

## క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సి సి కెమెరాల ఉపయోగాల పై అవగాహన కార్యక్రమాలు

### -డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్



**అక్షర విజేత గద్వాల :** జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐ పీ ఎస్ అదేశాల మేరకు గద్వాల్ రూరల్ ఏ . ఎస్సై ఆధ్వర్యంలో కొత్త పల్లి గ్రామంలో డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సి సి కెమెరాల ఉపయోగాలు పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు.

ఈ సందర్భంగా కళ బృందం వారు గ్రామం లోని ఉన్న శాంతి భద్రతల గురించి తెలుసుకొని మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయం లో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ -100 కు కాల్ చేయలని దగ్గరలో ఉన్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధి లోని వచ్చి తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు . ప్రజలకు ఏ ఆపద వచ్చినా అత్యవసర సమయంలో పోలీస్ డయల్ -100 ను ఉపయోగించుకోవాలని సూచించారు . ఆ గ్రామం లో ఇప్పటి వరకు పోలీస్ స్టేషన్ కు ఎన్ని డయల్ -100 కాల్స్ వచ్చాయి, వాటినీ ఉపయోగించడం ద్వారా పోలీస్ సహాయం ఎలా పొందారో వివరించారు. వాహన దారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని , చిన్న చిన్న రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు అని అన్నారు.

జాతీయ రహదారికి అప్రోచ్ గా ఉన్న గ్రామాలలో స్పీడ్ బ్రేకర్స్, లైటింగ్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు దగ్గరలో ఉన్న వారు అందించాల్సిన ఫస్ట్ రిస్పాన్స్ చికిత్స గురించి, గ్రామాలలో ఏర్పాటు చేసుకోవాల్సిన విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీల గురించి అవగాహన కల్పించారు, విత్ ఔట్ హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ నంబరు ప్లేట్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. నేర చెదనకు, నేర నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడే సి సి కెమెరాలను గ్రామంలో ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్థులు ముందుకు రావాలని అన్నారు. గ్రామాల్లో మైనర్ బాలికలను లైంగికంగా, మానసికంగా వేదించకూడదు అని , మైనర్ బాలికలను వేధిస్తే నిందితుల పై పోక్సో కేసుల నమోదు చేయడం జరుగుతుందని, నేరం రుజువు అయితే నిందితులకు పడే శిక్షలు కఠినంగా ఉంటాయని కావున ఎవరు కూడా మైనర్ బాలికలను వేదించారాదు అనే విషయాలను గుర్తుంచుకోవాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమచారం అందించి యన్ సి ఆర్ పి లో ఫిర్యాదు చెయ్యాలని, సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టాగ్రం) ద్వారా అడ్వటేజ్మెంట్ , ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్ చూసి సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు అని అన్నారు. రుణ మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్ లకు స్పందించవద్దు అని,ఏవైనా తక్కువ రేట్లకు వస్తయంటే నమ్మి మోసపోవద్దు అని, బ్యాంకు ల నుండి గానీ, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుండి అనిగాని ఫోనే చేసి మొబైల్ ఓ టి పి అడిగితే చెప్పవద్దు అని, బ్యాంకు వారు ఎప్పుడు ఫోనే చేసి ఓ టి పి వివరాలూ అడగరు అనీ విషయన్ని గుర్తించాలని అన్నారు.దేశ భవిష్యత్తు ను నిర్ణయించే యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు వెళ్ళి విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారు అని, గ్రామంలో ఎవరైనా గంజా, ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరపరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీస్ కి సమచారం అందించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ . ఎస్సై వేంకటేశ్వర రెడ్డి,కళ బృందం సభ్యులు రాధమ్మ , కృష్ణ, రామాంజనేయులు, గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా

## 2 లక్షల రుణమాఫీ వెంటనే చెల్లించాలి

**అక్షర విజేత, మానకొండూరు:** రైతులకు ఎలాంటి అల్చరు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని మంగళవారం బిజెపి నాయకులు మానకొండూరు వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేశారు.



మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆడప రవి ఆధ్వర్యంలో రైతు వేదిక వ్యవసాయ కార్యాలయం ముందు రాస్తారోకో నిర్వహించి అనంతరం అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డికి “వినతి పత్రాన్ని” అందించారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ..రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండానే, రైతు సంబరాలు నిర్వహిస్తూ గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులపై కపట ప్రేమ నటిస్తుందని అన్నారు. రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చెల్లించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి, రావుల శంకరచారి, ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణచారి, మండల ప్రధాన కార్యదర్శులు సోన్నకుల శ్రీనివాస్, కంది రాజీ రెడ్డి, కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు శీలం కుమార్ యాదవ్, కార్యదర్శులు చొప్పరి అశోక్ ,ఆరేపల్లి సునంద కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషాబోయిన ప్రదీప్ యాదవ్, ఓబిసి మొర్చ మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు ఆరెల్లి శ్రీహరి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మార్క సుమతి, ఈస్ట్ జోన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు మాచర్ల కోటేశ్వర్, సీనియర్ నాయకులు సంఘసాని నరసింహారెడ్డి, మచ్చ రవీందర్, పాకాల పురుషోత్తంరెడ్డి, బోళ్ల రఘు, మాద కోమల్ రెడ్డి, దొంగల శ్రీధర్, పత్యం ప్రశాంత్, పిట్టల నరేష్, పెంట రమేష్ , ఆరెపల్లి క్రాంతి, ముద్దసాని రంగారెడ్డి, గడ్డి శివ, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -యాదవులు పిహెచ్సి వైద్యులు ప్రశాంత్



అక్షర విజేత, దేవరపల్లి, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం యాదవోలుప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వద్ద మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ జ్వరాల బారిన పడతారని పేర్కొన్నారు, ఎనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందని సర్ రోనాల్డ్ రాస్ గుర్తించారని ఆ రోజును ప్రపంచమంతా ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.పరిశుభ్రంగా లేకపోతే చికెన్ గున్యా, మెదడువాపు తదితర వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని ప్రజలకు వివరించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, ఏఎన్ఎం, ఫార్మసిస్ట్, ఆశ వర్కర్స్, గ్రామ ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గౌరీపట్నం పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం'

## ప్రజలకు అవగాహన ర్యాలీ



అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జై సతీష్, సి హెచ్ ఓ ఏ కృష్ణుడు మాట్లాడుతూ.అనాఫిలస్ ఆడ దోమ ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని సర్ రోనాల్డ్ రాస్ గుర్తించారని. ఈరోజు పురస్కరించుకొని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్ రోనాల్ రాజ్ కృషికి గుర్తింపుగా ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించాలని సూచించారని పేర్కొన్నారు. చేసిన పరిశోధనల వల్ల ప్రపంచంలో మలేరియా వ్యాధిని అరికట్టడం ఎంతో సులభతరం అయిందన్నారు. దోమలు రహిత సమాజాన్ని నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఏ కృష్ణుడు, వర్ధన్, వాసు సూపర్వైజర్ కేజీఎం జెస్సి వైద్య సిబ్బంది ఎస్ రాజు, సుకుమార్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

# వసతిగృహాల్లో సమస్యలు, సౌకర్యాల లేమి ఉంటే కఠిన చర్యలు : ప్రత్తిపాటి

## -పురుషోత్తపట్నంలో గిరిజన పాఠశాల, వసతిగృహంలో ప్రత్తిపాటి తనిఖీలు



అక్షర విజేత చిలకలూరిపేట రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ వసతిగృహాల్లో సమస్యలు, సౌకర్యాల లేమి ఉన్న సంబంధిత బాధ్యుల పై కఠిన చర్యలు ఉంటాయని ప్రభుత్వ హెచ్చరికగా తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అనకాపల్లి హాస్టల్ ఘటన నేపథ్యంలో రాష్ట్రంలో ని మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు ఆధ్వర్యంలోని హాస్టళ్లు, వసతిగృహాలు, అనాథాశ్రమాలపై నిశిత దృష్టి సారించారని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారాయన. పురుషోత్తపట్నంలో గిరిజన సంక్షేమ పాఠశాల, వసతిగృహాన్ని మంగళవారం ప్రత్తిపాటి పుల్లారావు తనిఖీ చేశారు. విద్యార్థులను అడిగి సమస్యలు అడిగి తెలుసుకున్నాను. ఈ సందర్భంగా వసతుల కల్పనలో నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ప్రత్తిపాటి ఎదుట ఏకరవు పెట్టారు. కొంతకాలంగా పలు సమస్యలతో పడుతున్న తీవ్ర ఇబ్బందుల గురించి ప్రత్తిపాటి దృష్టికి తీసుకొచ్చారు. మరుగు దొడ్ల దుస్థితి, భవనం పైకప్పు పెచ్చులూడి కిందపడుతున్నాయని, వానొస్తే నీరు కారి సతమతం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలన్నీ సావధానంగా విన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పాఠశాల, వసతిగృహంలో సమస్యలు, వసతుల కల్పనపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకెళ్లారు. ఆమెతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, వారి సంఖ్యను పెంచడంపై దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. భవిష్యత్తులో మంచి ఉన్నతస్థాయికి ఎదిగేందుకు బాగా చదువుకోవాలని సూచించారు. అంతేకాక ఇకపై క్రమం తప్పకుండా నియోజకవర్గం పరిధిలోని అన్ని వసతి గృహాలను తరచు సందర్శిస్తుంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సమస్యలు ఏం ఉన్నా ధైర్యంగా తమ దృష్టి తీసుకు రావొచ్చని, బాధ్యులపై చర్యలు ఉంటాయని అధికారులనూ హెచ్చరించారు.

# భౌతిక దేహానికి నివాళులు అర్పించి కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయం అందించిన పీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్

అక్షర విజేత,పెద్ద శంకరంపేట్: నారాయణఖేడ్ నియోజికవర్గం పెద్ద శంకరంపేట్ మండల్ కొత్తపేట గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన బౌతికదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు,వారి కుటుంబ సభ్యులకు ఏళ్ల వెలలా అండగా ఉంటానని భరోసానిచ్చారు,వారితో మాజీ సర్పంచ్ విజయరావు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ విజయ్, సంగమేష్, సతీష్,తదితరులు ఉన్నారు.

# రైతు రుణమాఫీ దరఖాస్తులు స్వీకరన

## -మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్



అక్షరవిజేత,టేక్మాల్ : మండలంలో రుణమాఫీ కానీ రైతులు టేక్మాల్ రైతు వేదికలో దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ తెలిపారు. మంగళవారం అయన రైతువేదికలో రైతుల నుండి వచ్చిన దరఖాస్తు లను స్వీకరించారు.అనంతరం అయన మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులు పట్టాదారు పాస్ బుక్,లేదా బ్యాంక్ స్టేట్ మెంట్,బ్యాంక్ అకౌంట్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ లు అందించాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే రైతులు తమకు సహకరించాలని కోరారు.




అక్షర విజేత వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ఈరోజు తెలుగు జాతీయ దినపత్రిక అధినేత గౌరవనీయులు శ్రీ బానవత్ అనిల్ కుమార్, వారికి ప్రత్యేక పూజ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అనిల్ కుమార్ వారికి వేద పండితులతో ఆశీర్వదం చేయించడం జన్మదిన శుభాకాంక్షలు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ. ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు.

**చిలకబాబు**
**అక్షర విజేత వేములవాడ (రాజన్న సిరిసిల్ల జిల్లా) రిపోర్టర్**

### పెద్ద శంకరంపేట లో

# స్వచ్ఛందంగా బంద్...

## -హిందూ సంఘాల ఆధ్వర్యంలో ప్రవేదురు గుండా ర్యాలీ..



అక్షర విజేత,పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట్ బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులు. అఘాయిత్యాలకు నిరసనగా మంగళవారం పెద్ద శంకరంపేట లో స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య ఇతర సంస్థలు పాటించారు.. హిందూ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు పెద్ద శంకరంపేట లో రామాలయం నుండి పట్టణ పురవీధుల గుండా యువకులు బంగ్లాదేశ్ లో ఉన్న హిందువులను రక్షించాలి అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.. బంగ్లాదేశ్లో ఉన్న హిందువులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ.. బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్.. హిందూ సంఘాల ఐక్యవేదిక బాధ్యులు సుభాష్ గౌడ్ రాజన్ గౌడ్ కందుకూరి రవీందర్ సీతారామారావు రవి వర్మ సతీష్ గౌడ్ శ్రావణ్ కృష్ణమూర్తి వీరప్ప ఆయా కుల సంఘాల బాధ్యులు.. వాణిజ్య వ్యాపార సంస్థల బాధ్యులు.. యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ ఏడి సత్యనారాయణ రెడ్డితో సమావేశమైన నాయకులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** విద్యుత్ శాఖ ఏడి సత్యనారాయణ రెడ్డి తో స్థానిక కాంగ్రెస్ నాయకులు రైతులు వ్యాపారస్తులు మంగళవారం మధ్యాహ్నం సమావేశమయ్యారు. పలు సమస్యలను ఏడీ దృష్టికి నాయకులు తేవడం జరిగింది. ఏడి మాట్లాడుతూ మండల కేంద్రానికి నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందని అలాగే మండల కేంద్రంలో ఉన్న పాత స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు రెండు రోజుల్లో వేయిస్తానని చెప్పి అక్కడే ఉన్న కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు.మార్కెట్ లో ఉన్న మెయిన్ లైన్ ను శఫలింగ్ చేస్తామని తెలిపారు. క్రింద హనుమాన్ దేవాలయం వెనుక ఉన్న ట్రాన్స్ ఫారం ను మార్చాలని కోరగా మరో స్థానంలో పెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులు రైతులు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ దోమల దినోత్సవం



**అక్షర విజేత,ప్యాపిలి:** ప్రతి సంవత్సరం దోమ కాటు కారణంగా ప్రపంచంలో వేలమంది ప్రజలు మరణిస్తున్నారు. లక్షలమంది మలేరియా.. డెంగ్యూ...వంటి రోగాల బారిన పడుతున్నారు.. మలేరియా వ్యాది దోమ కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని 1897 ఆగస్టు 20 న రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు.ఆయన్నఙపకార్థం ప్రతి సంవత్సరం ఆగస్టు 20 రోజును ప్రపంచ మలేరియా దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ విషయం పై దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ప్రజలలో అవగాహన పెంచడం కోసం ప్యాపిలి ప్రాథమిక అరోగ్య కేంద్ర సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నితేష్, సి.హెచ్.ఒ.విజయ కుమారి,సూపర్ వైజర్ గంగాదేవి,మనోహర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీసియన్ ప్రసన్న కుమారి, ఎమ్మెల్యే హెచ్ పీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**అక్షరవిజేత, శ్రీశైలం :** లోక కల్యాణం కోసం మంగళవారం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము,అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె,నెయ్యి, కొబ్బరినీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవే మా అంతిమ లక్ష్యమని ప్రాణత్యాగం చేసిన గొప్ప చరిత్ర కలిగిన రాజీవ్ గాంధీ కుటుంబం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు అనుమోలు వెంకట కృష్ణారావు,మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు, క్లస్టర్ ఇంచార్జీలు గుడేటి బాబురావు,కంచర్ల వెంకట నరసయ్య,టౌన్ అధ్యక్షులు ఎస్.కె ఇస్మాయిల్,కిసాన్ సెల్ తలపురెడ్డి నాగిరెడ్డి, వెంకటనారాయణ,బుర్ర వెంకటనారాయణ,దేశపోగు రోశయ్య,దేవరకొండ సుధాకర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# 78వ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ లో పాల్గొన్న సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చిన్నారులు



**అక్షర విజేత రామకృష్ణాపూర్** హైదరాబాదులోని భారతీయ విద్య భవన్ ఆరిటోడియం లో ఆదివారం రోజు జరిగిన మయూరి ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా 78వ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ మేరా భారత్ మహాన్ ఇండియన్స్ బెస్ట్ టాలెంట్ అవార్డ్స్ 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు దీనిలో మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ లోని సమీక్ష ఆర్ట్స్ అకాడమీకి చెందిన 24 మంది చిన్నారులు పాల్గొని వారి యొక్క సత్తా చాటించి అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫిలిం ప్రొడ్యూసర్ డైరెక్టర్ హీరో అయినటువంటి సాయి వెంకట్,నేషనల్ స్పోకెసోర్సన్ తెలుగు దేశం పార్టీ జ్యోత్స్న , హానరబుల్ అతి అతిథులుగా ముక్కోటి డేవిడ్ రాజు,విక్రమాదిత్య రెడ్డి, మయూరి ఆర్ట్స్ చైర్ పర్సన్ రాధా, సమీక్ష ఆర్ట్స్ అకాడమీ ఫోక్ కూచిపూడి డాన్సర్ చైర్ పర్సన్ ఎర్రవెల్లి మెర్సీ రాణి, గురువు డాక్టర్ ఎండి మోహినుద్దీన్, వెస్టిన్ డాన్స్ మాస్టర్ అభిషేక్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఎల్ ఆర్ ఎస్, దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా లో పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్, దరఖాస్తు లను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు టీం మెంబర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల వెరిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహనా కల్పిస్తునట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము కాన్ఫరెన్సు హాలు నందు మున్సిపల్ కమిషనర్లు , ఆర్ ఐ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల వెరిఫికేషన్ టీం మెంబర్లు యాప్ ద్వారా ఏవిదంగా వెరిఫికేషన్ చేయాలనే విదానాన్ని పి పి టి ద్వార అవగాహనా కల్పించారు. వెరిఫికేషన్ మెంబర్లు రేపటి నుండి ఎల్ ఆర్ ఎస్ దరకాస్తుల వెరిఫికేషన్ ప్రారంభించాలని ఆదేశించారు. వెరిఫై చేసిన రిపోర్ట్ ను యాప్ లో అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. అనతరైజేడ్ గా చేసిన లే అవుట్స్ లోని ప్లాట్లలో రేగులరైసేషన్ చేసేందుకు మున్సిపాలిటి, రెవెన్యూ , ఇర్రిగేషన శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుదీర్,లింగ్యా నాయక్ , మున్సిపల్ కమీషనర్లు జాకీర్ అహమ్మద్, విక్రం సింహ రెడ్డి, బలరాం నాయక్, మాధవి, ఆర్ ఐ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారి కాసులకు కక్కుర్తి

### -జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### -తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు,యంఏ,ఖదర్ పాష, డిమాండ్.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** వనపర్తి జిల్లాలో ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కి, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలకు కాసులకు కక్కుర్తి పడి ప్రైవేట్ స్కూళ్ల యజమానులతో కొమ్ముకాస్తూ, వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న పాఠశాల విద్య శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖల జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణంలో మంగళవారం రోజు విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష మాట్లాడుతూ, ప్రభుత్వం సెకండ్ సాటర్డే కూడా సెలవుదినం కొన్ని పార్లమెంటు హాలిడేస్ కూడా సందర్భంగా విద్యాసంస్థలకి సైతం సెలవు ప్రకటించాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసిన, జిల్లాలోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు దినాన్ని ప్రకటించకుండా, తరగతులు నిర్వహిస్తూ, విద్యార్థులను, బోధన, బోధనేతర సిబ్బందిని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ, ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సెలవు దినాల్లో సైతం ఇష్టారాజ్యంగా తరగతులు నిర్వహించడాన్ని జన సమితి పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలు సెలవు దినాల్లో సైతం తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ సదరు ప్రైవేటు కళాశాల యజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. జిల్లాలో పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి, సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల, కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ..

# హెల్త్ ప్రోగ్రాంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**-డి ఎం హెచ్ ఓ డాక్టర్ సిద్ధప్ప**



అక్షర విజేత జోగులంబ గద్వాల ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం వడ్డేపల్లి రాజోలి ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఆరోగ్య కార్యక్రమాలలో తక్కువ పర్ఫామెన్స్ ఉన్నందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప అగ్రహం వ్యక్తపరిచారు. హెల్త్ ప్రోగ్రాం లో యందు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేసారు. అన్ని ప్రోగ్రాంలో యందు రెండు మూడు రోజులలో ఇంప్రూవ్ కావాలని సంబంధిత సూపర్వైజర్లు వారి వారి సబ్ సెంటర్ లందు పర్యవేక్షణ చేసి పూర్తయ్యేలా చేయాలని ఈ సందర్భంగా తెలిపారు మరియు వివిధ ప్రోగ్రాం ఆఫీసర్లు జి రాజు, రిజ్వానా తస్వీర్, ప్రసూన రాణి,ప్రోగ్రాంల యందు ఉద్దేశించి మాట్లాడారు. ఇట్టి కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ అధికారులు,పీహెచ్సీ సిబ్బంది,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు చిరస్మరణీయుడు రాజీవ్ గాంధీ

**-నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి**



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి : ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, టెలికాం రంగంలో సరికొత్త సంస్కరణలు తెచ్చి భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహా ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు ఎంపి మల్లు రవి,జెడ్పి మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో డిజిటల్ విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అని అన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ పలు సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధి కోసం విమానయానం టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై పన్నులు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందన్నారు. .ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు ప్రపంచ దోమల దినోత్సవం




అక్షర విజేత, దేవరపల్లి గోపాలపురం నియోజక వర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 20వ తేదీన ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవరావు, ఎమ్.ల్ హెచ్ పి. ప్రసాద్, స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వేడుకలు



అక్షర విజేత :నర్సింహులపేట మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలను కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలు గుర్తు చేశారు, స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆరవ ప్రధానిగా బాధ్యతలుచేపట్టినప్పటి నుండి అనేక సంస్కరణలు తీసుకొచ్చాడుఅని 21వ శతాబ్దపు మార్గదర్శానికుడని కంప్యూటర్ యుగానికి కాంతి పుంజం లాంటివారని భారతదేశ చరిత్రలో కొత్త రికార్డులు సృష్టించారని దేశ గొప్ప నాయకులలో ఒకరుగా గుర్తింపు పొందారని భవిష్యత్తు పట్ల అచెంచల నమ్మకం విశ్వాసం గల వ్యక్తి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు చివరకు పల్లెలకు చేరాలని కోరుకున్నారు ఇవాళ దేశం కాస్తో కూస్తో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ప్రయాణించిందంటే ఆయన చలవేఅని చెప్పుకోవాలని అన్నారు భారతదేశం ప్రపంచంతో పోటీపడాలని రాజీవ్ గాంధీ కలలుగన్నాడని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఈ దేశానికి తీసుకువచ్చి ప్రపంచ మార్కెట్లో నిలబెట్టాడని పంచాయతీరాజ్ చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చి దేశంలో పరిపాలన విధానాన్ని అభివృద్ధిని సరళీకరణ చేసిన వ్యక్తిఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి అజ్మీరా సీతారాంనాయక్ మండల శాఖ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ సమితి అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ మండల యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్ సీనియర్ నాయకులు అలువాల శ్రీనివాస్ ఎరానాగి రమేష్ బత్తుల రమేష్ మైబుఖాన్, మండల కార్యదర్శి గుండగాని వెంకన్న చల్ల మధు గ్రామపార్టీ కార్యదర్శి కాస యాకన్న దోమల యాదగిరి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి మున్వర్. ఎల్లావుల శేఖర్ బేతమల్ల ప్రసాద్ దూరు యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

**-కండక్టర్‌ను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ ఎండీ**



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి టీజీఎస్ ఆర్టీసీ గద్వాల్ డిపో బస్సులో గర్భిణికి పురుడు పోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్?లో మంగళవారం సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ గద్వాల ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ భారతీ, డ్రైవర్ అంజి, స్టాఫ్ నర్సు అలివేలు మంగ లను ఘనంగా సన్మానించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్?లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్?ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు గద్వాల్ ఆర్టీసీ బస్సులో జన్మించిన చిన్నారికి బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్?ను మంజూరు చేస్తున్నట్లు సజ్జనార్ తెలిపారు.

సోమవారం గద్వాల మండలం కొండపల్లికి చెందిన నిండు గర్భిణీ సంధ్య గద్వాల్ నుండి వనపర్తికి హెల్త్ చెకప్ కోసం గద్వాల్ ఆర్టీసీ బస్సులో వెళు తుండగా పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. గమనించిన మహిళా కండక్టర్ భారతి, స్టాఫ్ నర్సు అలివేలుమంగ, ప్రయాణికుల సహాయంతో బస్సులోనే ప్రసవం చేయగా సంధ్య పండంటి ఆడబిడ్డకు జన్మించిన సంగతి తెలిసిందే. ఇందుకుగాను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బస్సులో గర్భిణికి పురుడు పోసి మానవత్వం చాటుకున్న సిబ్బందికి, స్టాఫ్ నర్సును సన్మానించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ కు కండక్టర్ భారతి రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఆర్టీసీ డీఎం సీహెచ్ మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పెద్దల చేతుల్లోకి పేదల భూములు

**-పేదల భూముల్ని చౌకగా కొట్టేశారు**

**-కొట్టేసిన భూముల్ని స్వాధీనం చేసుకోవాలి**

**-జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



అక్షర విజేత చిలకలూరిపేట చిలకలూరిపేట: భూమి లేని పేదల జీవనోపాధికి గత ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ ల్యాండ్స్ ను కూడా వైసీపీ నేతలు వదలలేదని, ప్రతి అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకొన్న వైసీపీ నేతల నుంచి భూములను స్వాధీనం చేసుకోవాలని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన ఎసైన్డ్ భూములను వైకాపా పెత్తందార్లు దర్జాగా దోచేశారని,. యాజమాన్య హక్కుల కల్పనపై గత వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ముందే అమాయక పేదల నుంచి చౌకగా కొనేసి, తమ ఆధీనంలోకి తెచ్చేసుకున్నారని ఆరోపించారు. భూములు పంపిణీ చేసి ఇరవై ఏళ్లు పూర్తయిన పట్టాదారులకు ఆ భూములపై హక్కు కల్పిస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వ నిర్ణయంతో 20 ఏళ్లు నిండిన అసైన్డ్ భూములను లబ్దిదారులైన ఎస్సీ,ఎస్టీ,బీసీల నుంచి వైసీపీ నేతలు కారుచౌకగా కొల్లగొట్టారని ఆరోపించారు.

వైసీపీ నేతల భూదోపిడికి పరాకాష్ట...

2003కు ముందు పేదలకు ప్రభుత్వం నగర/ పట్టణ శివార్లలో అందజేసిన సాగు భూములు.. ఆయా ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందడంతో భారీగా రేట్లు పెరిగాయని, ఎసైన్డ్ భూముల లబ్ధిదారులకు యాజమాన్య హక్కుల కల్పనపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని వైసీపీ పెద్దలు, కొంతమంది ఉన్నతాధికారులు ముందుగానే పసిగట్టి చక్రం తిప్పారని వెల్లడించారు. . అసైన్డు భూములున్న పేద రైతులకు స్వల్ప మొత్తాన్ని అడ్వాన్సుగా ఇచ్చి, కొనుగోలు ఒప్పందాలపై సంతకాలు చేయించుకున్నారని వెల్లడించారు. సుమారు 9 లక్షల ఎకరాలను నిషిద్ధ జాబితా నుంచి తప్పించగా. ఇందులో సుమారు 20 వేల ఎకరాల భూములను వైసీపీ నేతలు తమ పేరిట, బినామీల పేరిట చకచకా రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఇది వైసీపీ నేతల భూదోపిడికి పరాకాష్ట అని బాలాజిగా అభివర్ణించారు. ఇందులో వైసీపీ నేతలతో పాటు, వైసీపీ అనుకూల అధికారులు కూడా ఉన్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రావడంతో ఫ్రీహోల్డ్ వ్యవహారంలో పెద్దల పాత్ర ఉందని గ్రహించి ఆ భూముల రిజిస్ట్రేషన్లు మూడు నెలలు విత్ హెల్డ్‌లో పెట్టాలని ఆదేశించటంతో వైసీపీ పెత్తందార్ల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సెప్టెంబరు ఒకటి నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనుందని, ఆ సమయంలో మరెన్ని వాస్తవాలు వెలుగు చూస్తాయని పేర్కొన్నారు. పేదల నుంచి వైసీపీ నాయకులు కొల్లగొట్టిన భూములను స్వాధీనం చేసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలాజి కోరారు.

# భీమవరంలో అత్యంత వైభవంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పునఃప్రతిష్ట...

### -దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహనీ యుడు రాజీవ్ గాంధీ...

### -రాజీవ్ గాంధీతోనే టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులు...



అక్షరవిజేత,భీమవరం: స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకుని భీమవరం గునుపూడిలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు పునఃప్రారంభించారు. శాసన మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఎమ్మెల్యే అంజిబాబు మాట్లా డుతూ రాజీవ్ గాంధీ విగ్రహం కేవలం జయంతి, వర్ధంతులకు దండలు వేసి దండాలు పెట్టడానికే కాదని, మహాను భావుల విగ్రహాలు చూసిన పుడు వారి స్ఫూర్తితో ముందు కెళ్లాలన్న భావన మనకు ఉండాలి అందరికీ ఆదర్శంగా ఉండే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పునః నిర్మాణం చేసుకోవడం గొప్ప విశేషమని అన్నారు. నాటి రాజీవ్ గాంధీ పాలనలో తీసుకున్న నిర్ణయాలు దేశంలో సాంకేతిక, టెలికాం రంగానికి బలమైన పునాదులు వేశాయని, తండాల నుంచి పట్టణాల వరకు ప్రజలు మొబైల్ ఫోన్లను ఉపయోగిస్తూ ఈరోజు ప్రపంచాన్ని గుప్పెట్లో పెట్టుకున్నారంటే దానికి రాజీవ్ గాంధీ పాలన సంస్కరణల ఫలితమే అని అన్నారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయండి ఎమ్మెల్యేను కోరిన మోషేన్ రాజు భీమవ రంలో ఎంతో మంది మహనీ యుల పట్టణ అభివృద్ధి స్వాతంత్ర్య సమర యోధులు న్నారని, వారి ఖ్యాతిని భావితరాలకు తెలియజే యాలంటే ఆనాటి మహనీయుల విగ్రహాలను పట్టణంలోని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబును ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కోరారు. మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఇన్ ఛార్జ్ అంకెం సీతారామ్ మాట్లాడుతూ దేశ యువతకు ఆయన ఎంతో స్ఫూర్తిదా యకమని, గతంలో 1992లో ఈ ప్రాంతంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, శిధిలావ్యవస్థకు చేరడంతో పునః ప్రతిష్ఠ చేయడం గొప్ప విశేషమని అన్నారు. భీమవరంలో ఎంతో మంది మహనీయుల పట్టణ అభివృద్ధి స్వాతంత్ర్య సమర యోధులు న్నారని, వారి ఖ్యాతిని భావితరాలకు తెలియజే యాలంటే ఆనాటి మహనీయుల విగ్రహాలను పట్టణంలోని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పులపర్తి అంజిబాబును ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు కోరారు.మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు



కోటికలపూడి.గోవిందరావు,జిల్లా ప్రెసిడెంట్ మారినేడి బాబ్జి కాంగ్రెస్ పార్టీ పట్టణ ఇన్ ఛార్జ్ అంకెం సీతారామ్ మాట్లా డుతూ దేశ యువతకు ఆయన ఎంతో స్ఫూర్తిదా యకమని, గతంలో 1992లో ఈ ప్రాంతంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, శిధిలా వ్యవస్థకు చేరడంతో పునః ప్రతిష్ఠ చేయడం గొప్ప విశేషమని అన్నారు కార్యక్రమంలో వబిలిశెట్టి కనకరాజు, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, జంపన సుబ్రహ్మణ్య రాజు, బాధరాల పుల్లేశ్వరరావు, బాబ్జీ,సోడదాసి .సిల్వియా,నందమూరి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు ఎంతో ఆదర్శం

### -మండల అధ్యక్షుడు ముఖీద్ అహేమద్



అక్షర విజేత జైనూర్ ప్రతినిధి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆనాటి కాలం లో చేసిన సేవలు ఎంతో ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ జైనూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖీద్ అహేమద్ అన్నారు.

మంగళవారం జైనూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి దివంగత మాజీ ప్రధాన మంత్రి చిత్రటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షేక్ ముఖీద్ అహేమద్ మాట్లాడుతూ తన తల్లి ఇందిరా గాంధీ మరణానంతరం భారత ప్రధానిగా ఉండి యువతను రాజకీ యాల్లో భాగస్వామ్యం చేయడానికి 21 సంవత్స రాలకు ఉన్నఓటు హక్కును 18 సంవత్సరాలకు కుదించి 1986 లో కొత్త విద్య విధానాన్ని తీసుకువచ్చి ప్రతీ పేదవాడికి విద్యను అందించిన మహనీయుడు రాజీవ్ గాంధీ మన దేశంలో సాంకేతిక పరిజ్ఞానం ఇంత అభివృద్ధి చెందింది అంటే స్వర్గీయ రాజీవ్ గాంధీ కృషి ఫలితమే కంప్యూటర్లు సెల్ఫోన్లు ఇంత వియోగంలో వచ్చాయి. వీరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కుడ్మేత విశ్వనాత్, మండల ఉపాధ్యక్షుడు పెందుర్ ప్రకాష్ , మైనారిటీ అధ్యక్షుడు షేక్ ఇస్లాం, మాజీ ఎంపిపి షేక్ రషీద్, మాజీ కో-అప్షన్ ఫేరోజ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కానక గంగారాం, నాయకులు దండుగుల మహేష్, సుద్దాల శ్రీనివాస్, షేక్ ఖయ్యుమ్,

---

# వరకట్నం కేసులో ఆరుగురికి జైలు శిక్షతో పాటు జరిమానా

అక్షర విజేత మరిపెడ:- భూపాలపల్లి గ్రామానికి చెందిన మల్లెల రాజశేఖర్ తన తల్లి, తండ్రి ,అన్న,చెల్లి, బావ లకుతొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మూడు సంవత్సరములు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు ఎస్సై సతీష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం 2022వ సంవత్సరంలో మరిపెడ మండలం సీతారాంపురంకు చెందిన ప్రవళికకు భూపాలపల్లికి చెందిన మల్లేరు రాజశేఖర్ తో వివాహం జరిగింది అనంతరం అదనపు కట్నం తీసుకు రమ్మని కుటుంబమంతా వేదించగా 2022లో మల్లెల ప్రవళిక అట్టి విషయంపై మరిపెడ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై ఆర్. భిక్షపతి కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేశారు, కోర్ట్ లో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. గణేష్ ఆనంద్ ,స్వప్న వాదించారు కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత మల్లెల రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులకు మూడు సంవత్సరములు జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు . కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణ ను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ రాజు కుమార్ గౌడ్, ఎస్ఐ బి. సతీష్ గౌడ్ ను అభినందించారు

# దొంగతనం కేసులో మూడు సంవత్సరాలు జైలు శిక్ష

అక్షర విజేత మరిపెడ:- మంగోలి గూడెం గ్రామానికి చెందిన బానోతు బాలాజీ హాచ్య కు తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత సంవత్సరములు జైలు శిక్షతో పాటు జరిమానా విధించారు మరిపెడ ఎస్సై సతీష్ తెలిపినారు వివరాల ప్రకారం 2014వ సంవత్సరంలో మంగోళి గూడెంకు చెందిన గారిపెల్లి నారాయణ శంకరయ్య తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు 60 వేలు దొంగిలించగా ఎవరో దొంగిలించారు ఈ విషయం పై మరిపెడ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా అప్పటి సిఐ కరుణ సాగర్ కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్ట్ లో చార్జ్ షీట్ దాఖలు చేశారు, కోర్ట్ లో సాక్ష్యాదారాలను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. గణేష్ ఆనంద్ ,స్వప్న వాదించారు కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత బానోతు బాలాజీ కి మూడు సంవత్సరములు జైలు శిక్షతో పాటు 1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు . కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణ ను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ రాజు కుమార్ గౌడ్, ఎస్ఐ బి. సతీష్ అభినందించారు

# రేపు భారత్ బంద్ విజయవంతం చేయాలి

### -చిట్టిమల్ల మహేష్ జాతీయ మాలమహానాడు జిల్లా అధికారప్రతినిధి( మహబూబాబాద్)

### -ఈదునూరి ప్రసాద్ బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో రేపటి బందుకు అన్నివర్గాల ప్రజలు సహకరించగలరు అని కోరడమైనది

అన్నదమ్ముల్లా కలిసి ఉన్న దళితులను వారి స్వార్థ రాజకీయ ఓట్ల కోసం సీట్ల కోసం వర్గీకరణ పేరుతో విభజన చేయాలని, సుప్రీం కోర్టు ద్వారా తీర్పు ఇచ్చేలా చేసిన దుర్మార్గులకు కనువిప్పు కలిగేలా మరియు సుప్రీంకోర్టు తాను చేసిన తప్పు తెలుసుకొని ఇచ్చిన తీర్పుపై సమీక్ష చేయాలని డిమాండ్ చేస్తూ రేపు ఆగస్టు 21న వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్నది.తలపెట్టిన భారత్ బంద్ కు అన్ని వర్గాల ప్రజలు వ్యాపార సంస్థలు ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగ వాణిజ్య వ్యాపార విద్యా సంస్థలు మద్దతు ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా మాలమహానాడు మండల అధ్యక్షులు అనపర్తి నాగేష్ (బీఎస్పీ) మండల ఉపాధ్యక్షులు ఈదునూరు శ్రీకాంత్ మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్ మంగళపల్లి శ్రీకాంత్ చిట్టిమల్ల కిరణ్ ఎడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పద్మభూషణ్ డా" మెగాస్టార్ చిరంజీవి జన్మదిన పురస్కరించుకుని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

### -వేడుకల్లో పాల్గొన్న

### రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు...




అక్షరవిజేత,భీమవరం: పద్మభూషణ్ డా" మెగాస్టార్ చిరంజీవి(కొణిదల శివశంకర్ వరప్రసాద్) 69వ పుట్టినరోజు వేడుకలలో భాగంగా పట్టణ మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రాయలంలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజ కార్యక్రమాలనునిర్వహించారు. రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు మాట్లాడుతూ గత 5 రోజులుగా వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టామని, ప్రతి మెగా అభిమాని సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవాలని కోరారు. మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షులు చల్లా రాము మాట్లాడుతూ 21న అంగన్ వాడి కేంద్రంలో చిన్నారులకు స్టీల్ కంచాలు, 22న రక్తదానం, కేక్ కటింగ్ తోపాటు పలు సేవా కార్యక్రమాలను చేపడుతు న్నామని తెలిపారు. కార్యక్రమంలో సుంకర చందు, నాగిడి శ్యామ్, యడ్లపల్లి రాంబాబు, కొప్పర్తి కోటి, తోట శేషు మోహన్ తదితరులు పాల్గొన్నారు

# కుక్కల బెడద నియంత్రించాలి

-కమీషనర్ కు వినతిపత్రం సమర్పణ



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆద్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కమీషనర్ కు కుక్కల బెడద నియంత్రించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈసందర్బంగా బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణంలో రోజురోజుకూ కుక్కల బెడద ఎక్కువైందని, పట్టణంలో ఏ వీధి లో చూసిన ఇరవై నుంచి ముప్పై కుక్కలు గుంపులుగా చేరి ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయనీ, ముఖ్యంగా రాత్రి సమయంలో ఒంటరిగా నడిచి వెళ్ళే వారికి మరియు ద్విచక్ర వాహనాల పై వెళ్ళే వారిని వెంబడిస్తూ భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.కుక్కల బెడద నుంచి తొర్రూరు పట్టణ ప్రజలను కాపాడాలని కోరారు.కుక్కల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను వెంటనే వినియోగం లోకి తేవాలి అని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, అర్బన్ ఉపాధ్యక్షుడు గట్ల భరత్, అర్బన్ కార్యదర్శులు నడిగడ్డ సందీప్,తాటి జగదీష్,బీజేవైఎం అర్బన్ ఉపాధ్యక్షుడు జాలిగామ శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షర విజేత నర్సంపేట/** స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కళ్ళపెల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ యువతను రాజకీయాల్లోకి తీసుకురావడం కోసం 21 సంవత్సరాలు ఉన్న ఓటు హక్కును 18 సంవత్సరాలకు కుదించడం జరిగింది1986 నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి ప్రతి పేదవాడికి విద్యను అందించిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు నాడెం నాగేశ్వర్లు, మోటం రవికుమార్, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, వజినపెల్లి శారదా, తదితరులు పాల్గొన్నారు

## రాజేంద్ర నగర్ నియోజకవర్గానికి నిధులకై సీఎం ను కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అక్షర విజేత రాజేంద్రనగర్** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ను పూర్తి చేయడానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి విన తిపత్రం అందించారు..మంగళవారం ఉదయం హైద్రాబాద్‌లోని నివాసంలో ముఖ్య మంత్రిని ఆయన కలిసి వినతి పత్రం అందించడంతో పాటు పలు సమస్యలను విన్నవించారు తన నియోజకవర్గం లో గల 5 డివిజనులు,ఒక కార్పొరేషన్,3 మున్సిపాలిటీలు మరియు ఒక మండలం ఉన్నాయని వారికి వివరించారు. శంషాబాద్ మండల్ కు అధిక నిధులు కేటాయించలని కోరారు, శంషాబాద్ మండలం 111 జీవో కారణంగా నిధుల లేమితో అభివృద్ధి కుంటుపడిదని ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని చెప్పుకొచ్చారు.గండిపేట్ మండలంలో జూనియర్ కాలేజీ లేని కారణంగా విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు వెళ్లి ఫీజులు కట్టలేకపోతున్నారని గండిపేట మండలానికి ఒక జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని కోరారు.

## నేడు దేవరపల్లిలో జనసేన ఎమ్మెల్యేలకు ఘన సత్కారం

-గోపాలపురం జనసేన పార్టీ ఇంచార్జ్ డి సువర్ణ రాజు



**అక్షర విజేత, దేవరపల్లి,** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లో జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు దేవరపల్లి కాకర్ల కళ్యాణమండపం నందు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి దొడ్డి గర్ల సువర్ణ రాజు జనసేన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం స్థానిక బిహెచ్ఎస్ఆర్ అండ్ డిగ్రీ పీజీ కళాశాల కార్యాలయంలో విలేకరి సమావేశంలో సువర్ణ రాజు మాట్లాడుతూ. రాష్ట్రంలో జనసేన పార్టీ బలోపేతానికి జనసేన పార్టీ కార్యకర్తలు వీర మహిళలు నడుం బిగించాలన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఆరుగురు జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు ఈ సత్కారం చేస్తున్నట్లు తెలియజేశారు. జనసేన పార్టీ రాష్ట్రంలో 21 సీట్లు పోటీ చేసి విజయం సాధించడంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి గోపాలపురం నియోజకవర్గం నాలుగు మండలాల్లోని, ఎన్డీఏ కూటమి నాయకులు, సేన పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యంట్రపాటిరాజు, ,అనిశెట్టి గంగరాజు ,రుద్రశ్రీను ,దేవరపల్లి మండల అధ్యక్షులు కాట్నం గణేష్ గోపాలపురం మండల అధ్యక్షులు రాజేంద్ర ,దేవరపల్లి గ్రామ అధ్యక్షులు కంబాల సత్తిబాబు నాయకులు, నాయుడు దుర్గాప్రసాద్ ,చప్పటి శివప్రసాద్ , పసుపులేటి శివనాగ ప్రసాద్,,దాసరి శేషారావు ,పోసిన గణపతి, ఏ అంజి, సిద్ధా తాతబ్బాయి జన సైనికులు. పాల్గొన్నారు.

## వర్షాల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా సమస్యలు పరిష్కరించాలి.

-ధరణి,నూతన రెవెన్యూ చట్టంపై వీడియో కాన్ఫరెన్స్.

-రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపద్యంలో ప్రాణ ,ఆస్తి నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర రెవెన్యూ,సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,జిల్లా అధికారులతో భారీ వర్షాలు,ధరణి,నూతన రెవెన్యూ చట్టంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ,,,వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రానున్న 5 రోజులపాటు రాష్టంలో భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని, అందువల్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండడంతో పాటు, ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని,వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ముఖ్యంగా ప్రజల ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు.వర్షాల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, స్థానిక పరిస్థితుల ఆధారంగా పాఠశాలలకు సెలవు ప్రకటించడం లేదా నడిపించడం చేయాలని అన్నారు.ప్రస్తుత రెవెన్యూ చట్టంలో మార్పులతో తీసుకురానున్న కొత్త రెవిన్యూ చట్టంపై ఈనెల 23 ,24 తేదీలలో జిల్లా స్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి మేధావులు,సీనియర్ సిటిజన్ల అభిప్రాయాలను తీసుకొని రాష్ట్ర స్థాయికి పంపించాలని కోరారు. ధరణి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్లు పెండింగ్లో ఉన్న అన్ని ధరణి సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే విధంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను వేగవంతం చేయాలని, గతంలో ఏవైనా డాక్యుమెంట్లు అప్లోడ్ చేయనట్లయితే ఇప్పుడు అప్లోడ్ చేసేందుకు అవకాశం ఉన్నందున అలాంటి వాటిని గుర్తించి అప్లోడ్ చేయించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి మాట్లాడుతూ రానున్న 5 రోజుల పాటు భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా సాగునీటి ట్యాంకులు, చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని,వాగులు, వంకలు,కల్వర్టులు పొంగి ప్రవహిస్తున్న చోట ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని,అవసరమైతే ట్రాఫిక్ ను మళ్ళించాలని తెలిపారు.ఈ నెల 25 వరకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసిందని అన్నారు.పరిస్థితులను బట్టి ఆయా జిల్లాలలో పాఠశాలలను మూసి వేయడం లేదా నడిపించడం చేయాలని అన్నారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు రానున్న కొత్త రెవెన్యూ, చట్టంపై ఈ నెల 23 24 తేదీలలో వర్క్ షాప్ లు నిర్వహించాలని ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులు అన్నింటిని ఒక కొలిక్కి తీసుకురావాలని,ఎక్కడైనా సందేహాలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రాణనష్టం,ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడతున్నట్లు తెలిపారు.జిల్లాలోని మున్సిపాలిటీల,గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకుఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసు,కుంటామని,ఎక్కడ చిన్న సమస్య వచ్చిన పరిష్కరించేందుకు బృందాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు.పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. ధరణి దరఖాస్తులను త్వరలోనే పరిష్కరిస్తామని,తమరి సూచన మేరకు ఆర్.ఓ.ఆర్ ముసాయిదా బిల్లు-2024 పై వర్క్ షాప్ నిర్వహిస్తామని మంత్రికి వివరించారు.ఈ సమావేశంలో పంచాయతీ అధికారి సురేష్ మోహన్,ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి,రెవెన్యూ,ట్రాన్స్కో,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత

**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** రాఖీ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జోగులాంబ గద్వాల జిల్లా జడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మంగళవారం హైదరాబాద్ ముఖ్యమంత్రి కార్యాలయంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచులందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.



## జాతీయ యూత్ స్పోర్ట్స్ మీట్ ఎంపికనై గిరిజన విద్యార్థి ఉదయ్ ని భినందించిందిన -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**అక్షర విజేత నర్సంపేట/** ఇటీవల గోవాలో జరిగిన జాతీయ స్థాయి యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ గేమ్ ఛాంపియన్ పోటిల్లో నర్సంపేట మండలం ఇప్పల్ తండాకు చెందిన గిరిజన విద్యార్థి దారావత్ ఉదయ్ అంతర్జాతీయ స్థాయి లాంగ్ జంప్ పోటీలకు ఎంపికైన సందర్భంగా విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్ రెడ్డి ద్వారా ధారావత్ ఉదయ్ ని వారి స్వగృహానికి పిలిపించుకొని అభినందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట మండలం ఉప్పల్ తండ గ్రామానికి చెందిన దారావత్ ఉదయ్ బాసర ఐఐటి కాలేజీలో చదువుతు అంతర్జాతీయ స్థాయిలో లాంగ్ జంప్ పోటీల్లో నియోజకవర్గానికి బంగారు పతకాన్ని సాధించడం చాలా సంతోషకరమని సెప్టెంబర్ 1 నుండి 6 వరకు జరిగే ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ ఛాంపియన్షిప్ నేపాల్ దేశంలోని పోకారా పట్టణంలో నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా తరపున పాల్గొనబోతున్న ఉదయ్ కి 10,000/- రూపాయల ఆర్థిక సాయం అందించి నేపాల్ లో జరిగే పోటీలకు వెళ్లేందుకు నా పూర్తి సాయ సహకారాలు అందిస్తానని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఇప్పల్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మైబు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో పందుల స్వేర విహారం

**-బెంబేలెత్తుతున్న కాలనీవాసులు,ప్రజలు...**

**-పంచాయతీ అధికారులు చొరవతీసుకోవాలి.**

**-పందులను గ్రామాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.**

**-నందివనపర్తి గ్రామ ప్రజలు,రైతులు విన్నపం.**





**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** గ్రామాల్లో రోజురోజుకు పందులు స్వేర విహారం చేయడంతో స్థానిక ప్రజలు బెంబేలెత్తుతున్నారు.ముఖ్యంగా నందివనపర్తి గ్రామంలో ప్రవహిస్తున్న కాలనీలో,సమీపంలో ఉన్న గృహాలలోకి చొరబడి ఇండ్లలో ఉన్న కోళ్లను తినడంతోపాటు చిన్న పిల్లలకు గాయపరచడం జరుగుతుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ముఖ్యంగా గ్రామంలో పశువుల కోసం సాగుచేసిన పశుగ్రాసం నాశనం చేయడమేకాకుండా పంటపొలాలను నాశనం చేస్తున్నాయని గ్రామ పంచాయతీ అధికారులు చొరవతీసుకుని పందులను గ్రామాలకు దూరంగా ఉండేటట్లు పందుల యజమానులను హెచ్చరించాలని కోరుతున్నారు.

### సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.

కాగా,పందుల సమస్యను తొలగించేందుకు కలెక్టర్‌కు, ఎస్పీకి విన్నవించామని త్వరలో పందుల సమస్య లేకుండా, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామన్నారని తెలిపారు.ఇదివరకే పందుల యజమానులకు నోటీసులు కూడా ఇచ్చామని,అయినా వారిలో మార్పు రావడం లేదని,ఏదేమైనా సమస్యను త్వరలో పరిష్కరిస్తామని శ్యాంసుందర్ రెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి మీడియా ద్వారా తెలిపారు...

## రానున్న ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** భారీ వర్షాలు, పెండింగ్ ధరణి, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, కొత్త రెవెన్యూ చట్టం వంటి అంశాలపై మంగళవారం హైదరాబాద్ నుంచి ఆమె జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రానున్న 5 రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం వాటిల్లకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాల వారీగా నమోదైన వర్షపాతం గురించి కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల వలన పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రహదారులపై వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు, విద్యాసంస్థలకు ఎలాంటి సమస్యలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రాజెక్టులు, నది పరివాహక లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, ఎలాంటి నష్టం వాటిల్లకుండా అత్యవసర బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ధరణి, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాల వారీగా పెండింగ్ లో ధరణి, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధరణి, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను తిరస్కరించినట్లైతే కారణాలను దరఖాస్తుదారులకు తెలియజేయాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ప్రత్యేక బృందాలను నియమించాలని, దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగవంతంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నూతన రెవెన్యూ యాక్ట్ పై జిల్లా స్థాయిలలో మేధావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో వర్క్ షాప్ లను ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ధరణి, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త రెవెన్యూ చట్టం పై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు వర్క్ షాప్ లు నిర్వహించాలని తెలిపారు. అనంతరం జిల్లాల వారీగా మంత్రి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ధరణి, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త రెవెన్యూ చట్టం పై ఈ నెల 23న వర్క్ షాప్ లను నిర్వహించి అభిప్రాయాలను సేకరిస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, ముఖ్య ప్రణాళికా అధికారి బాబురావు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీతోనే దేశాభివృద్ధి

**-ఐటీ రంగాని దేశ ప్రజలకు రాజీవ్ గాంధీ పరిచయం చేశారు**

**-నాదర్ గుల్ మాతృదేవోభవ అనాథాశ్రమంలో అన్నదానం చేసిన కేఎల్ఆర్**



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ లో మాతృదేవోభవ అనాధాశ్రమంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అన్నదానం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... దేశాభివృద్ధి ఐటితోనే సాధ్యమని మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ టెక్నాలజీని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ పదేళ్లలో బీజేపీ సర్కార్ చేసింది ఏమీ లేదన్నారు కేఎల్ఆర్. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా అనాధల మధ్య జరుపుకోవటం సంతోషంగా ఉందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. అనంతరం నాదర్ గుల్ జెడ్పీ హైస్కూల్ ను సందర్శించారు. ఈకార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి సహా సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, బి. గోవర్ధన్ రెడ్డి, మఱ్రి హనుమంతరెడ్డి, బంగారు బాబు, పుట్టగళ్ల జగన్, సుభాన్ యాదవ్ తోపాటు కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకస్తూ జేఏసీ భారత్ బంద్ పిలుపు

**ఎస్సీవర్గీకరణ వ్యతరేక పోరాట సమితి భీమవరం...**



**అక్షరవిజేత,భీమవరం:** ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ సదరు తీర్పును పునఃసమిక్షించాలని ఎస్సీ కులములో ఉన్న 59కులాలు జనాభా లెక్కలు తెలకుండా అడ్డంగా విభజించాలని కొన్ని రాజకీయపార్టీలు ప్రమేయంతో ఎస్సీలను విభజించడం హేయమైన చర్యగా భావిస్తూ మాకు ఉన్న వాక్ స్వాతంత్రం ద్వారా మా బాధను తెలియ జేయాలని రాజ్యంగ బద్ధంగా జరగవలసిన విభజన మా హక్కును కాలరాస్తున్న సందర్భంలో మా హక్కులు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు మా నిరసన ద్వారా విన్నవం తెలియ జేయాలని ది.21-08-2024 తేదీన అనగా బుధవారం "భారత్ బంద్"ను నేషనల్ ఎస్సీ వర్గీకరణ వ్యతి రేక పోరాటసమితి ప్రకటించి నది కావున శాంతి యుతంగా జరిగే ఈ బంద్ కు దయగలిగిన మీరు సహకరిం చాలని కోరు కుంటూ %హా.జ% వర్గీకరణ వ్యతరేక పోరాట సమితి అఖిలక్షం జె.ఎ.సి.- భీమవరం

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన రావుల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీ, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కౌన్సిలర్ పద్మ వేణు



**అక్షర విజేత పెబ్బేర్** పెబ్బేరు పట్టణములోని 10వ వార్డ్లో మేకల దేవమ్మ అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ రాజ్యసభ సభ్యులురావుల చంద్రశేఖర్ రెడ్డి ఐదు వేలు ,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఐదు వేలు, 10వ వార్డ్ కౌన్సిలర్ పద్మ వేణు మూడు వేలు రూపాయలను బాధిత కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వనం రాములు, వైనమోని భగవంతు, తొండ ఆంజనేయులు, నీలయ్య, జంగం బీసన్న తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ నియోజకవర్గంలో పలుచోట్ల భారీ వర్షం

- ఉప్పొంగుతున్న వాగులు వంకలు
- అలంపూర్ చౌరస్తా నుండి రాయచూర్ రహదారిపై నిలిచిపోయిన రాకపోకలు
- తీవ్ర ఇబ్బందులకు గురైన వాహనదారులు



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** జోగా లంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో పలుచోట్ల మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు ఉప్పొంగి పొంగిపొర్లుతున్నాయి . అయిజ పట్టణం సమీపంలోని పెద్దవాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో కర్ణాటక కు వెళ్లే రైచూర్ ప్రధాన రహదారిపై దాదాపు తెల్లవారుజామున నుండి 9 గంటల వరకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

తుపత్రాల, మేడికొండ, పులికల్, చిన్న తాండ్రపాడు, వేణిసోంపురం, కేశవరం గ్రామాలకు రాకపోకలకు స్తంభించిపోయాయి. అటువైపు ఎవరు వెళ్ళవద్దని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఇటిక్యాల మండల పరిధిలోని సాతర్ల, వావిలాల, మానోపాడు మండల పరిధిలోని అమరవాయి, మానోపాడు, గోకులపాడు, ఉండవెల్లి మండల పరిధిలోని కంచుపాడు గ్రామ సమీపంలో వాగులు ఉప్పొంగి ప్రవహించాయి. వాగులు, వంకలు ఉన్న పరివాహక ప్రాంతాల్లో చాలాచోట్ల పంటలు వర్షపు నీటిలో మునిగి ఉన్నాయి. ఎకరాకు 40 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. పంటలు ఎదిగే సమయంలో భారీ వర్షాలు వరుసగా కురువవడం తోనే ఈ పరిస్థితి నెలకొందని కొంతమంది రైతులు వాపోతున్నారు. భారీ వర్షం కురిసి వాగులు ఉప్పొంగిన చోట పాఠశాలలకు జిల్లా విద్యాశాఖ అధికారులు సెలవు ప్రకటించారు. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రాంతాలలో జిల్లా అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.

రానున్న ఐదు రోజులపాటు భారీ వర్షాలు కురువనున్న సందర్భంలో నియోజకవర్గ ప్రజల తోపాటు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణ మాఫీ చేయాలి : మాజీ ఎమ్మెల్యే పెద్ది



**అక్షర విజేత నర్సంపేట/** బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపుమేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు
రాష్ట్రంలో 40 శాతం మంది రైతన్నలకు కూడా అందని రుణమాఫీ
ముఖ్యమంత్రి రుణమాఫీ పూర్తయిందని మాటలు చెప్తుంటే.. మంత్రులు మనిషికో మాట చెబుతూ రైతన్నలను అయోమయానికి గురి చేస్తున్నారు
అనేక ఆంక్షలు పెట్టి రైతన్నలను మోసం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి.వెంటనే అందరికీ వ్యవసాయ రుణమాఫీ చేస్తామని ప్రకటన చేయాలి.. అప్పటిదాకా ప్రభుత్వం పైన పోరాటం ఆగదు, ఈనెల 22న రాష్ట్రవ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు లి రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలు/నియోజకవర్గ కేంద్రాల్లో భారత రాష్ట్ర సమితి తరఫున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

లి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవడంతో ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే%౫% మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారని అన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి, ఆవేదనకు గురిచేస్తున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు.

లి ఎన్నికలకు ముందు రెండు లక్షల వరకు రుణమాఫీని అందరికీ వర్తింప చేస్తామని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికలు కాగానే రైతు రుణమాఫీ కోసం రూ. 40 వేల కోట్ల రూపాయలు అవసరమని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పారని కానీ కేబినెట్ మాత్రం కేవలం 31 వేల కోట్లకు మాత్రమే అనుమతిచ్చిందన్నారు. ఇక బడ్జెట్లో 26 వేల కోట్లకు మాత్రమే ఆమోదం తెలిపి రైతులను మోసం చేశారని అన్నారు. బడ్జెట్ లో కేటాయించిన రూ. 26 వేల కోట్లలో నుంచి కేవలం 18 వేల కోట్ల రూపాయలే ఖర్చు చేసి రైతులను నిలువునా ముంచినట్లు తీవ్రంగా మండిపడ్డారు. రైతు రుణమాఫీ జరగక ఆందోళన చేస్తున్న రైతులకు అండగా ఉండాల్సింది పోయి మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులను మరింత గందరగోళానికి గురిచేస్తున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 40% మంది రైతులకు కూడా రుణమాఫీ లబ్ధి చేకూరలేదని, క్షేత్రస్థాయి నుంచి తమకు సమాచారం అందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరికి కారణంగా లక్షలాది మంది రైతన్నలు రోజు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని, ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. డిసెంబర్ 9లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఆగస్టు 15 అంటూ మరోసారి మాట తప్పారని కేటీఆర్ మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు పెట్టి రైతులకు రుణమాఫీ అందకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. లక్షలాది మంది రైతన్నలకు అండగా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చేందుకే ఈనెల 22వ తేదీన అన్ని మండల కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతన్నలకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ అందే వరకు భారత రాష్ట్ర సమితి తరఫున ప్రభుత్వం పైన పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# పెబ్బేరు వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన శాఖాపూర్ వై.గ్రామ డీలర్ అలివేల సహదేవుడు కూతురు రిసెప్షన్

### -మాజీమంత్రి నిరంజన్ రెడ్డి





**అక్షరవిజేత పెబ్బేరు** పెబ్బేరు మండలం డీలర్. అలివేల సాధకుడు కూతురు రీపక్షంకార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,అనంతరం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ప్రజ్వల వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి వాటర్ ప్లాంట్ యజమానిని శాలువాతో సన్మానించారు, పదో వార్డులో మరణించిన మేకల దేవమ్మకు నివాళు లర్పించారు, మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సార్ వెంట బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వీ దిలీప్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాముల యాదవ్, పెబ్బేర్ మున్సిపల్ చైర్-పర్సన్, వైస్-చైర్మన్ కర్రే స్వామీ,ఎల్ల రెడ్డి,హరిశంకర్ నాయుడు,మేకల ఎల్లయ్య,వేణు యాదవ్,సంతోష్,రాము,మజీద్,యాదగిరి,వి వెంకటన్న గౌడ్, పరమేష్ నాయి,ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వున్నారు.

# మానవతా స్వచ్ఛంద సంస్థ సంగం అందజేస్తున్న సేవలు అభినందనలు. ఎస్సై సతీష్ కుమార్



**గోపాలపురం మండలం అక్షర విజేత,** మానవత స్వచ్ఛంద సేవ సంఘాలు అందజేస్తున్న సేవలను అభినందనలు తెలుపుతున్న ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపారు. మానవతా స్వచ్ఛంద సేవ సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి శాంతి యుద్ధం ర్యాలీ, నిర్వహించారు. మానవత స్వచ్ఛంద సేవా సంఘం ఆవిర్భావన దినోత్సవం సందర్భంగా గోపాలపురం ఎస్ఐ కే సతీష్ కుమార్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంఘం చేస్తున్న సామాజిక సేవలను వెలకట్టలేనివని, రక్తదానం చేసి ఎంతోమందికి ప్రాణాలను నిలబెడుతున్నారని ఆపదలో ఉన్న వారిని అండగా నిలబడి, సహాయం సహకారాలు అందిస్తున్నారని పేద విద్యార్థులకు చేదోడు వాదుగా ఉంటూ, ఎందరో విద్యార్థులకు విద్యా దాతలుగా ఉండడం అభినందిస్తున్నానన్నారు. పేదలు వ్యాధి బాధల నుండి బాధపడే రోగులకు మానవతా సభ్యులు అందిస్తున్న సహాయం మరవలేదని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం హై స్కూల్ విద్యార్థులు శర్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ర్యాలీలో పాల్గొని , ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత ధ్యాయమని, స్లోగన్ తో ప్రధాన రహదారి సెంటర్లో, మానవహారం, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా రాష్ట్ర సభ్యులు బలుపు సత్యనారాయణ, మానవతా చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు ట్రెజరర్ గద్దె జోగేంద్ర ప్రసాద్ అధ్యక్షులు పప్పు సత్య కృష్ణ రెడ్డి ఎక్స్ చైర్మన్ ఫన్ కిషోర్ సెక్రెటరీ కుక్కల కీర్తి కుమార్ కొయ్య నాగరాజు ముద్దుల మురళి ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమం.

### -గున్ముక్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు...



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:** నారాయణపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం గున్ముక్ల గ్రామ యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని శ్రీ శ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర పూజ కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే మేడం ఆరోగ్యంగా ఉండి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. అదేవిధంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**అక్షర విజేత మరిపెడ:-** బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డి .ఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం చిన్న గూడూరు మండల కేంద్రంలో దాశరథి సెంటర్లో పార్టీ అభిమానులు కేక్ కట్ చేసి సందడి చేశారు. తన స్వగృహం ఉగ్గంపల్లి లో డోర్నకల్ నియోజకవర్గ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ 7 మండల అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు బైక్ ర్యాలీ తో వెళ్లి మాజీ ఎమ్మెల్యేకు సతీమణి కి పూల మాలలు శాలువలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్ రామడుగు అచ్యుతరావు మాజీ ఎంపీపీ వెంకన్న మాజీ సర్పంచులు ఎంపీటీసీలు యూత్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభకాంక్షలు ఘనంగా తెలియజేశారు.

# ఘనంగా భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**అక్షర విజేత :నర్సింహులపేట** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 80 వ జయంతి వేడుకలను కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలు గుర్తు చేశారు, స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆరవ ప్రధానిగా బాధ్యతలుచేపట్టినప్పటి నుండి అనేక సంస్కరణలు తీసుకొచ్చాడుఅని 21వ శతాబ్దపు మార్గదర్శానికుడని కంప్యూటర్ యుగానికి కాంతి పుంజం లాంటివారని భారతదేశ చరిత్రలో కొత్త రికార్డులు సృష్టించారని దేశ గొప్ప నాయకులలో ఒకరుగా గుర్తింపు పొందారని భవిష్యత్తు పట్ల అచెంచల నమ్మకం విశ్వాసం గల వ్యక్తి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు చివరకు పల్లెలకు చేరాలని కోరుకున్నారు ఇవాళ దేశం కాస్తో కూస్తో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ప్రయాణించిందంటే ఆయన చలవేఅని చెప్పుకోవాలని అన్నారు భారతదేశం ప్రపంచంతో పోటీపడాలని రాజీవ్ గాంధీ కలలుగన్నాడని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఈ దేశానికి తీసుకువచ్చి ప్రపంచ మార్కెట్లో నిలబెట్టాడని పంచాయతీరాజ్ చట్టంలో అనేక మార్పులు తీసుకొచ్చి దేశంలో పరిపాలన విధానాన్ని అభివృద్ధిని సరళీకరణ చేసిన వ్యక్తిఅని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి అజ్మీరా సీతారాంనాయక్ మండల శాఖ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ సమితి అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ మండల యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్ సీనియర్ నాయకులు అలువాల శ్రీనివాస్ ఎరానాగి రమేష్ బత్తుల రమేష్ మైబుఖాన్, మండల కార్యదర్శి గుండగాని వెంకన్న చల్ల మధు గ్రామపార్టీ కార్యదర్శి కాస యాకన్న దోమల యాదగిరి మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి మున్వర్. ఎల్లావుల శేఖర్ బేతమల్ల ప్రసాద్ దూరు యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**అక్షర విజేత /మరికల్/ధన్వాడ:** నారాయణపేట జిల్లా కేంద్రంలో పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్యం పర్ణిక రెడ్డి పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు నారాయణపేట జిల్లా వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి పుట్టినరోజు వేడుకలో పాల్గొని పూల మొక్కలతో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో చిట్టెం నర్సిరెడ్డి, చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి, పై నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజల నమ్మకాన్ని వంపిచేయకుండా ప్రజాపాలన





అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి, శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో కొన్ని సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఇంతగా ఆదరించే ప్రజాభిమానం ఉండడం ఎంతో సంతోషకరమని ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని వారు ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్గీకరణను ముక్తకంఠంతో వ్యతిరేకిద్దాం

**-21 భారత్ బంద్ జయప్రదం చేయండి**

**అక్షర విజేత కొండపాక** ఎస్ సిఎస్టీలకు ఉపకులాల అందరికీ సమాన హక్కులు కల్పించాలని కోరుతూ 21న జరిగే బంద్ ను జయప్రదం చేయాలని మంగళవారం వెలికట్ట గ్రామ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో గోడపత్రిక విడుదల చేశారు. సంఘ నాయకులు అమ్ముల నరసింహులు మాట్లాడుతూ మాలలు,ఉపకులాలు, మేధావులు,విద్యావేత్తలు,కవులు, సంస్కృతిక వాదులు ఏకతాటి పైకి వచ్చి వర్గీకరణను వ్యతిరేకించాలని కోరారు. ఎస్సీ ఎస్టీల వర్గీకరిస్తూ తీర్పు సరైంది కాదని వెనక్కి కోరారు. తీసుకోవాలని . వర్గీకరణ వద్దని కలసి ఉంటేనే బాగుపడతారన్నారు.అంబేద్కర్ కలలుగన్న ఆశయాలను కేంద్ర బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం తుంగలో



తొక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వెలికట్ట మాల సంఘం సభ్యులు అమ్ముల కనకయ్య,మెరుగు చిన్న బాల నర్సయ్య,అమ్ముల యాదయ్య అమ్ములపరశురాములు, అమ్ములనర్సింలు,అమ్ములఆనంద్, కిషన్,కర్ణాకర్, రాకేష్,రాము,వెంకటేష్,వంశీ,సురేష్,ఎల్లయ్య,తదితరులుపాల్గొన్నరు.

# అమీన్ పూర్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన



**అక్షర విజేత పటాన్చెరు** హెూటల్లు, వ్యాపార సముదాయాలు అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులు మంగళవారం నాడు అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాఘవేంద్ర హెూటల్ ముందు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది దిలీప్ కుమార్, రుక్మిద్దీన్ హెూటల్ నిర్వాహకులు ప్రమాదాలు సంభవించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాల్సిన విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది మాట్లాడుతూ ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే 101 కాల్ కు డయల్ చేయాలని అదేవిధంగా షార్ట్ సర్క్యూట్ మంటలను ఎలా ఆర్పాలని అనే దానిపై అమీన్పూర్ మున్సిపాలిటీలో ప్రజలకు అవగాహన కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు. మా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతిరోజు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ మంటలు వ్యాప్తి చెందకుండా అరికట్టడంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరిస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెూటల్ నిర్వాహకులు, అగ్గిమాపక సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు రవి కి స్వాగతం పలికి సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ మల్లు రవి మంగళవారం గద్వాల పర్యటనకు వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఎర్రవల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీకి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేసిన అలంపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ జోగుల రవి, ఎర్రవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, ధర్మారం తాజా మాజీ సర్పంచ్ మధు నాయుడు, దువాస్ పల్లె ఉషాన్, తమ్మాపురం ఉమాపతి నాయుడు తదితర కాంగ్రెస్ నాయకులు సన్మానం చేసిన వారిలో ఉన్నారు.

# మరికల్ మండల నాయకుల ఆధ్వర్యంలో పేట ఎమ్మెల్యే కు ఘన సన్మానం



**అక్షర విజేత /మరికల్/ ధన్వాడ:** నారాయణపేట జిల్లా ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం పేట జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి కి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు, ఈ విషయమై ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, సీమ గోపాల్, సత్యన్నా, టైసన్ రఘు, మంగలి రఘు, జంగిడి రవి, తదితరులు పాల్గొన్నారు.

# మంగళవారం రాత్రి కృష్ణ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు తెగిపోయిన రోడ్లు ఇబ్బందులు పడుతున్న ప్రజలు




**అక్షర విజేత పెబ్బేరు** పెబ్బేర్ నుంచి షేర్ పల్లి మధ్యలో వాగు భారి నీటి ప్రవాహం ఉండడం వలన రాకపోకలు బంద్ చేయడం జరిగింది. ప్రజలు సహకరించగలరని పోలీసు రెవెన్యూ శాఖ వారు కోరుతున్నారు కొల్లాపూర్ ఈపనగండ్ల వెళ్లి బస్సులు కంచరేపల్లి శ్రీరంగాపూర్ రోడ్డు మార్గాన వెళ్లడం జరిగింది మంగళవారం రాత్రి కురిసిన వరి నాట్లు వేసిన నారు కొట్టుకుపోయి రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు అంత భారీ వర్షం ఈ సంవత్సరంలో ఇదే మొదటి సారి అని ప్రజలు రైతులు అంటున్నారు



**అక్షర విజేత దినపత్రికను ఆవిష్కరించిన స్థానిక ఎస్సై నందికర్,గ్రామ పెద్దలు**

**వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం నాడు అక్షర విజేత దినపత్రికను స్థానిక ఎస్సై నందీకర్ మరియు గ్రామ పెద్దల చేతుల మీదుగా లాంచనంగా ప్రారంభించడం జరిగింది.**

# తై బజార్ వేలం

అక్షర విజేత కొండపాక మండల కేంద్రమైన కుక్కునూరు పల్లి సంతకు తైబజార్ వేలం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు మండల కేంద్రమైన కుక్కునూరుపల్లిలో జరిగే సంతలో రుసుము వసూలు చేసేందుకు 2024.. 25 సంవత్సరములకు గాను దైబజార్ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు పదివేల రూపాయలు ముందుగా డిపాజిట్ చేయాలన్నారు .వేలం దక్కించుకున్న వారు సగం డబ్బులను అదే రోజు చెల్లించాలని తెలిపారు.

# మోటార్ సైకిల్ ను ఢీ కొట్టిన కారు

## -ఒకరికి తీవ్రగాయాలు



అక్షర విజేత కొండపాక మోటార్ సైకిల్ ను కారు ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి బందారం కూడలి వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. బందారం నుంచి అంకిరెడ్డిపల్లి వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ను దుద్దెడ నుంచి బందారం వైపు వెళ్తున్న కారు ఢీ కొట్టి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. దాంతో మోటార్ సైకిల్ పైన ఉన్న నంగునూరు మండలం ముంద్రాయి గ్రామానికి చెందిన సురేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆయనను సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

# కీలక స్థానాల్లో ఆర్ ఎస్ ఎస్ వారితో నింపడానికి లేటరల్ ఎంట్రీ

**-రిజర్వేషన్ రద్దుకు బిజెపి కుట్రల**

**- ఇది రాజ్యాంగానికి విరుద్ధమైనది**

**-అమ్ముల బాల్ నర్సయ్య**



అక్షర విజేత కొండపాక లేటరల్ ఎంట్రీ ముసుగులో కీలక స్థానాల్లో ఆర్.ఎస్.ఎస్ ప్రైవేటు మనుషులతో ఖాళీ ఐఏఎస్ పోస్టులు భర్తీ చెయ్యడం ద్వారా రిజర్వేషన్లకు గండి కొట్టి సామాజిక న్యాయాన్ని సమాధి చేయనున్నది.బీజేపీ అని సిపిఎం కొండపాక మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. కొండపాక మండలం సిపిఎం కార్యదర్శి అమ్ములు బాల నరసయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కీలక స్థానాల్లో ప్రైవేటు ఆర్ఎస్ఎస్ వారితో నింపడానికి తీవ్రంగా ఖండించింది తక్షణమే ఈ ఆలోచనలను ఉపసంహరించుకోవాలని అన్నారు రాజ్యాంగ బద్దంగా ఏర్పడిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను పక్కన పెట్టి లేటరల్ ఎంట్రీ పేరుతో ఆర్ ఎస్ ఎస్ ప్రైవేటు మనుషులతో దొడ్డి దారిన నింపేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నించడం తక్షణమే విరమించాలని డిమాండ్ చేశారు.యువత భవిష్యత్ సామాజిక తరగతులకు చెందిన వాళ్లు ఉన్నత స్థానాల్లోకి రాకూడదని బీజేపీ యోచిస్తుందన్నారు. ఇరవై నాలుగు కేంద్ర మంత్రిత్వ శాఖల్లోని జాయింట్ సెక్రటరీ, డైరెక్టర్, డిప్యూటీ సెక్రటరీ వంటి నలభై ఐదు పోస్టులకు లేటరల్ ఎంట్రీ ద్వారా భర్తీ చెయ్యడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు.కేంద్ర ప్రభుత్వంలోని విభాగాల్లో ఉన్నతస్థాయి పోస్టుల్లో రిజర్వేషన్లు పూర్తిగా గాలికి వదిలేయడం సరికాదన్నారు.దుర్మార్గమైన దారుణమైన కులదురంకార చర్య తప్ప మరోకటి కాదు అని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కీలక స్థానాల్లో ఆర్ ఎస్ ఎస్ మనుషులతో నింపేందుకు రిజర్వేషన్లు పూర్తిగా తిరస్కరించేందుకు మోడీ ప్రభుత్వం చూస్తుంది అని మనువాద మతోన్మాద మోడీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఈ లేటరల్ ఎంట్రీ ని ఎంచుకుందన్నారు.యుపిఎస్సి సాధారణ ఎంపిక ద్వారా చేస్తే నలభై ఐదు మందిలో కనీసం ఇరవై మూడు మంది సమర్ధులైనదళిత, గిరిజన,బడుగు, బలహీన వర్గాలకు చెందిన అభ్యర్ధులు ఉంటారని చెప్పారు.

రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతి అమలు చేయాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు.ఉద్యోగ అవకాశాలు లేకుండా రాజ్యాంగం, రిజర్వేషన్లతో చెలగాటం ఆడుతున్న మోడీ దుర్మార్గమైన దారుణమైన కులదురంకార చర్యను ప్రతి ఒక్కరుఖ ఒడించాలన్నారు. రజ్యాంగాన్ని తుంగలో తొక్కలానే దాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయలకతీతంగా బీజేపీవిధానాలనుఖండించాలని కోరారు ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# సెప్టెంబర్ నుండి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.

## -సీఐ రాజేందర్ రెడ్డి,ఎస్సై మురళి,






అక్షర విజేత మరికల్ :వాహనదారులు సెప్టెంబర్ నుంచి హెల్మెట్ పెట్టుకొని బైక్ లు నడపాలని మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి,ఎస్సై మురళి అన్నారు.మరికల్ పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మారిన కొత్త చట్టాల నిబంధనాల ప్రకారం బైక్ లు నడిపించే వారందరికీ హెల్మెట్ ఉండాలని లేనిచో వారి బైక్ లు సీజ్ చేస్తామన్నారు.అంతే కాకుండా మద్యం సేవించి, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ, మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.లైసెన్స్ లేకుండా వాహనం రోడ్డు పైకి రావద్దన్నారు. బైక్ లకు నంబర్ ప్లేట్ ముందు వెనకాల ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఒక వేళ వచ్చిన కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం పరిమితం మించి వాడితే చర్యలు తప్పవని అన్నారు.కొత్త చట్టాల నిబంధనలు సెప్టెంబర్ ఒకటి నుంచే అమలు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన కేసులు నమోదు చేస్తామన్నారు.

# పశ్చిమ ఎమ్మెల్యే గారు వింటున్నారా?

అక్షర విజేత విశాఖ బ్యూరో:: గ్రేటర్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి,ఇటువంటి అక్రమ నిర్మాణాలను నిరోధించి జీవీఎంసీ కి ఆదాయం సమకూర్చే విధంగా విధులను నిర్వర్తించే సచివాలయ సిబ్బందిని తమ విధులకు ఆటంకం పరిచే విధంగా స్థానిక ఎమ్మెల్యే గారి అనుచరులు ప్రతి అక్రమ నిర్మాణం వెనుక తమ వంతు అక్కరలేని పాత్ర పోషిస్తున్నట్లుగా సచివాలయ సిబ్బంది వాపోతున్నారు, ఊర్వశి థియేటర్ దరి 57వ వార్డు తుమ్మలపాలెం పరిధిలో ఒక అక్రమ నిర్మాణం విషయంలో మీరు ఈ నిర్మాణాల జోలికి రావద్దు అంటూ ఎమ్మెల్యే గారి అనుచరులు హుకుం జారీ చేసినట్లుగా తెలిసింది, ఇటువంటి అక్రమ నిర్మాణాల విషయంలో మా విధులను సక్రమంగా నిర్వహించనీయకుండా ఎమ్మెల్యే అనుచరులు అవసరం లేని పాత్రను పోషిస్తున్నారని సచివాలయం టౌన్ ప్లానింగ్ సిబ్బంది వాపోతున్నారు,అలాగే పశ్చిమ నియోజకవర్గం లో ఎమ్మెల్యే గారి అనుచరులు అయినటువంటి చోటామోటా నాయకులు కూడా నిన్న కాక మొన్నే జెండా పట్టుకున్న వాళ్ళు కూడా అక్రమంగా షెడ్లు నిర్మిస్తూ ఎమ్మెల్యే పేరు చెప్పి ఆయనను అప్రతిష్ట పాలు చేస్తున్నారు, మరి ఈ విషయం ఎమ్మెల్యే వరకు వెళ్లిందో లేదో వెళ్లిన పట్టించుకోలేదా అన్న సంగతి ఆయనకే తెలియాలి, ఇప్పటికైనా పశ్చిమ ఎమ్మెల్యే తన అనుచర గణాన్ని అక్రమ నిర్మాణాల విషయంలో కలుగజేసుకోకుండా కట్టడి చేయకపోతే గత నాలుగు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా విశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి సంపాదించుకున్న పేరు ప్రతిష్టలు మట్టి కొట్టుకుపోతాయని టిడిపి అభిమానులు, స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు, ఎమ్మెల్యే గారు ఇకనైనా మేలుకోండి, కళ్ళు తెరవండి, కట్టడి చేయండి.



ఎమ్మెల్యే అనుచరులు అవసరం లేని పాత్ర పోషిస్తున్నది ఈ నిర్మాణం విషయంలోనే

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం

# రాష్ట్ర కార్యదర్శిగా అలంపూర్ వాసి



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అలంపూర్ పట్టణానికి చెందిన మహమ్మద్ యాసిన్ నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్ లోని బిసి భవన్ లో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ .కృష్ణయ్య మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ కు చెందిన యాసిన్ మంచి ప్రవర్తనతో ఎదిగిన వ్యక్తి అని అనేక సేవా కార్యక్రమాలు చేశారని కొనియాడారు.నేడు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైనందుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జా కృష్ణ , బీసీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ గారూ , విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీల వెంకటేష్, దొడ్డిపల్లి రఘుపతి గారు , హైకోర్టు అడ్వకేట్ హాఫీస్ ఖాన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రెసిడెంట్ రాకేష్ దత్త , మెహబూబ్ పాషా , ధర్వేశ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



అక్షర విజేత పటాన్చెరు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. మండల పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపల్ పరిధిలో వివిధ కాలనీలకు చెందిన 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 57 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో అరులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, తాసిల్దార్ రాధా, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో హుండీ చోరీ... అరిష్టం అంటున్న గ్రామస్తులు

అక్షర విజేత ,కంగ్టి: సంగారెడ్డి జిల్లా కంగ్టి గ్రామ శివారులో అతి పురాతమైన శైవక్షేత్రం , మినీ కాశిగా పేరుగాంచిన శ్రీ సిద్దేశ్వరాలయంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దండవులు చోరీకి పాల్పడ్డారు. ఆలయ హుండీ పై భాగంగా పగలగొట్టి దొంగతనానికి ప్రయత్నం చేశారని అర్చకులు జై కిసాన్ మహారాజ్, శివ స్వామి తెలిపారు. పత్తి పురాతమైన కొనవాటి లింగం పేలికించడంతో ఏదైనా అరిష్టం జరుగుతుందో అని గ్రామస్తులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ... ఉదయం ఆలయానికి వచ్చి చూడగా ఆలయంలో ఉన్న హుండీ పైభాగం పగలగొట్టి ఉందని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులు ఫిర్యాదు చెయ్యగా కంగ్టి ఎస్ ఐ విజయ్ కుమార్ పోలీస్ సిబ్బందితో వచ్చి పరిశీలించారు . గతంలో 3,4 సార్లు ఆలయంలో హుండీ చోరీ జరగడంతో గ్రామస్తులు ఇటీవల్ల ఆలయ ఈఓ, వర్గానికి సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని చెప్పిన వారం రోజులకే చోరీ యత్నం జరగడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.





## చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడానికి చర్యలు తీసుకోవాలి

### మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాకాటి కరుణ.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి మంగళవారం సాయంత్రం హైదారాబాద్ నుంచి పోషకాహార లోపం గుర్తింపు, నివారణ అనే అంశంపై అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ, పసిపిల్లలలో పోషకాహార లోపం గుర్తింపు ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాల వారీగా పోషకాహార లోపానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోషకాహార లోపం చిన్నారుల ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన మందులు, పోషకాహారాన్ని అందించాలన్నారు. తల్లిదండ్రులకు పోషకాహార లోపం పట్ల విస్తృత స్థాయిలో అవగాహనాన్ని కల్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, పోషకాహారలోప నిర్ధారణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లో అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంల సహాయంతో పోషకాహారంలోప గుర్తింపును పూర్తి చేయాలన్నారు. పోషకాహార లోప గుర్తింపు ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల్లో పోషకాహారలోప నివారణకు అధికారులంతా కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో రాజేందర్, సిడిపిఓ నాగమణి, వైద్య అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో సుబ్బరాజు



అక్షర విజేత కౌతాళం : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, మంగళవారం అనగా 20/08/2024 వ తేదీ మధ్యాహ్నం 12 .00 గంటలకు , కౌతాళం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం నందు , పంచాయతీ కార్యదర్శులు & మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నందు పనిచేయుచున్న టెక్నికల్ అసిస్టెంట్స్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 23/08/2024 వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలోనిర్వహించ బోతున్న గ్రామసభలపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో సుబ్బరాజు, మండల ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరెడ్డి, అదనపు కార్యక్రమ అధికారి జుబేర్ అహ్మద్ , ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మహమ్మద్ రఫీ హాజరైన పంచాయతీ కార్యదర్శులు శివప్ప , యోగేశ్వర్ రెడ్డి, హుస్సేనమ్మ , మంజునాథ , ఆంజనేయులు , అబ్దుల్ వహీద్, అబ్దుల్ కరీం, వెంకటేశులు టెక్నికల్ అసిస్టెంట్లు తిరుమలేష్, గోవర్ధన్ రెడ్డి, ప్రభాకర్, చిన్న నాగన్న, నిర్మల, సుధాకర్, మరియప్ప , మరియు హాజరైన ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

## దోమల నివారణ చర్యలు వెంటనే చేపట్టాలి..!

### -జెడ్పి సీఈవో పి. నర్మద



అక్షర విజేత మరిపెడ:- మండలంలో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని జెడ్పి సీఈవో పి నర్మద అధికారులను ఆదేశించారు. మంగళవారం మరిపెడ మండలంలోని ఆనేపురం ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ఆమె పర్యటించారు. శానిటేషన్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సైడ్ కాల్వల పూడికతీత తీయించాలని, పిచ్చి మొక్కలు తొలగించి, దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహించాలన్నారు. గ్రామంలోని వీధిలైట్లు వెలిగేటట్లు చూడాలని స్థానిక కార్యదర్శులకు ఆమె సూచించారు. జిల్లావ్యాప్తంగా వైరల్ జ్వరాలు వస్తున్న నేపథ్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి తండాలు వివిధ కాలనీలు తిరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి .విజయ, పంచాయతీ కార్యదర్శులు రామోజీ, మాజీ సర్పంచులు దామర్ల వీరన్న, గుగులోత్ సురా నాయక్, గ్రామపంచాయతీ కారో బార్లు మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

### ఓటర్ లిస్టును సిద్ధం చేయాలి

జిల్లాలో వివిధ గ్రామ పంచాయతీలలో ఉన్న ఓటర్ లిస్టును ఒక్కసారి పరిశీలించాలని. అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు లిస్టు తనిఖీ చేసి సరిచేసుకోవాలని జెడ్పి సీఈవో పి నర్మద అన్నారు. మంగళవారం మరిపెడ ఎంపీడీవో కార్యాలయం కు వచ్చిన సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ నర్మదా మాట్లాడారు గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న ఓటర్ లిస్టుకు ఇప్పుడు వచ్చే ఓటర్ లిస్ట్ కు తేడా ఉంటుందన్నారు. ఓటర్ లిస్ట్ మొత్తాన్ని ఓడపోయాలని , తప్పు ఒప్పులు ఉంటే సరి చేసుకోవాలని స్థానిక బి ఎల్ వో ల సహకారంతో వార్డుల వారిగా లిస్ట్ ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు ఓటర్ లిస్టును తయారు చేయాలని కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో పి. విజయ, కార్యాలయ సూపర్డెంట్ నాగుల యాకూబ్ పాషా, జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఆపరేటర్లు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు డ్రైవర్ ని కండక్టర్ ని అభినందించిన మహిళలు

అక్షర విజేత పెబ్బేర్ మేడమ్.సార్ ఈరోజు ఉదయం గద్వాల నుండి వనపర్తికి వెళ్లే పల్లె వెలుగు బస్సు నెంబర్ 25 43 కండక్టర్ జి భారతి %జు% 153073 వనపర్తికి 15 కిలోమీటర్ల దూరంలోని నాసినల్లి గ్రామం వద్ద నిండు గర్భిణి శ్రీమతి సంధ్య భర్త పేరు రామంజి కొండపల్లి గద్వాల మండలం సడన్గా పురిటి నొప్పులు రాగా కండక్టర్ గారు వెంటనే ఈ విషయాన్ని డిపో మేనేజర్ గారికి తెలుపగా డిపో మేనేజర్ గారి సూచనల ప్రకారం బస్సు ఆపించి బస్సులో ఎవరైనా ట్రీట్మెంట్ తెలిసిన వారు ఉన్నారా అని కనుక్కొని ఒక సిస్టర్ ఉందని తెలుసుకొని ఆమె సహాయంతో మగవారిని బస్సు నుండి దించేసి బస్సులోనే ఆ గర్భిణికి డెలివరీ చేయగా ఒక బేబీ గర్ల్, మహాలక్ష్మి పుట్టినది తల్లి కూతుర్లు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నారు వెంటనే కండక్టర్ 108 కి ఫోన్ చేసి రమ్మనగా పట్టి అంబులెన్స్ సిబ్బంది వచ్చి వారిని వనపర్తి హాస్పిటల్ కి షిఫ్ట్ చేయడం జరిగింది గర్భిణీ చేసిన సాయంపై ప్రయాణికులు మరియు ఊరి ప్రజలు ఆర్టీసీ సిబ్బందిని కండక్టర్ గారిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది

## తిప్పారం ఊర చెరువుకు గండి

### -పట్టించుకోని అధికారులు



అక్షర విజేత కొండపాక అధికారులు సమయానికి పట్టించుకోకపోవడంతో చెరువులో నీరంతా వృధాగా పోయిన ఘటన కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారంలో చోటుచేసుకుంది .ఈ వర్షాకాలంలో అడపాదడపవానలకు తిప్పారం ఊర చెరువులకు నీరు చేరింది. 10 రోజుల క్రితంచిన్న బుంగ పడ్డట్టు గ్రామస్తులు అధికారులకు తెలిపితే వచ్చి చూశారే తప్ప మరమ్మతులు చేయలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షానికి బుంగ పెద్దదై నీరంతా వృధాగా పోతుందని గ్రామస్తులు వాపోయారు.

## గొట్టిముక్కులలో వర్షానికి కూలిన పెంకుటిల్లు




అక్షర విజేత,పెద్ద శంకరంపేట్ : పెద్ద శంకరంపేట్ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామంలో అలిగే కిష్ణమ్మకు చెందిన పెంకుటిల్లు సోమవారం రాత్రి వర్షానికి కూలిపోయింది. ప్రస్తుతం వారికి నివాసం ఉండడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కిష్టమ్మ కుటుంబ సభ్యులు కూలి పనులు చేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు.. వర్షానికి ఇల్లు కూలిపోవడంతో వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కుక్కల మలమూత్రంతో దుర్గంధం



అక్షర విజేత పిట్లం. కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గౌరారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుక్కలతో బాగా ఇబ్బందికరంగా మారింది పాటలు నేర్చుకునే వలసిన తరగతి గదులలో కుక్కలు మలమూత్ర విసర్జన చేస్తున్నాయి. ఈ దుర్గంధ వాసనతో విద్యార్థులకు రోగాలు వచ్చే అవకాశం ఉంటుంది మధ్యాన భోజనం చేయడానికి కూర్చుం దలేని పరిస్థితి పాఠాలు చదువు నేర్చుకోవడానికి ఇబ్బందిగా మారిందని గదిలో కూర్చుండలేని పరిస్థితి పరిశుభ్రతలోపం ముందల గేటు లేకపోవడమే ప్రధాన కారణం అని కావున అధికారు లు దృష్టి సారించాలని గ్రామస్తులు పాఠశాల సిబ్బంది కోరుతున్నారు.



## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మరికల్ ఎస్సై మురళి.



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ: పేట జిల్లా ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం మరికల్ ఎస్సై మురళి, ఎమ్మెల్యే నివాసం లో ఫ్లవర్ బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత /మరికల్/ ధన్వాడ** నారాయణపేట శాసనసభ సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి జన్మదిన వేడుకల్లో ఘనంగా మరికల్ మండలం అప్పంపల్లి బాలన్న గారి మోహన్ రెడ్డి నారాయణపేట పట్టణంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గెలిచిన తర్వాత అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సంజన్న గారి రాఘవేందర్ రెడ్డి, అమరేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షానికి కొట్టుకుపోయిన రోడ్డు లను పరిలించిన కాంగ్రెస్ శ్రేణులు

**ఎమ్మెల్యే మేఘా రెడ్డికి నివేదించిన కాంగ్రెస్ శ్రేణులు**

**యుద్ధ ప్రాథి పదికన చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిన - ఎమ్మెల్యే**



**అక్షరవిజేత పెబ్బేరు** : నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి పెబ్బేరు - కొల్లాపూర్ రోడ్డు మార్గ మధ్యలో గల నిర్మాణ దశలో వున్న శేరుపల్లి వెంకటాపూర్ గ్రామాల మధ్యలో గల వంతెన, మరియు రోడ్డు పక్షికంగా కొట్టుకు పోయి కొల్లాపూర్ నుండి పెబ్బేరుకు రాకపోకలు నిలిచిపోయాయ.ఇట్టి విషయం పై పెబ్బేరు మండల కాంగ్రెస్ శ్రేణుల బృందం పరిశీలించి వనపర్తి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అదే శించారు, అందుకు అధికారుకు పాక్షిక నిర్మాణం పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లు సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్, మండలం నాయకులు దయాకర్ రెడ్డి, బురమోని రాములు యాదవ్,రాంపూర్ సత్యా నారాయణ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు, దాసరి రాములు, రాము తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళం, కోసిగి మండలంలో కురిసిన భారీ వర్షానికి గ్రామాల్లో నీట మునిగిన పంటల రైతులను ఆదుకుంటాం

**-మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి**



**అక్షర విజేత కౌతాళం :-** అధికారులు వెంటనే స్పందించి నష్ట తీవ్రత ఎంతవరకు ఉంటుందని గ్రహించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించిన:- మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్

మంత్రాలయం నియోజకవర్గం లోని కౌతాళం మరియు కోసిగి మండలాల్లో నిన్న రాత్రి కురిసిన వర్షాలకు వివిధ గ్రామాల్లో పంటపొలాలోకి భారీగా వర్షపు నీళ్ళు చేరి పొలాల్లో వేసిన పత్తి, వరి,మిరప తదితర పంటలు పూర్తిగా నీటిలో మునిగి పోయి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించడం చాలా బాధాకరం, అంటూ టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి నష్ట తీవ్రత ఎంతవరకు ఉంటుందని గ్రహించి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే బాధ్యత కూటమి ప్రభుత్వం తీస్కుంటుందని పత్రిక ప్రకటనలో రైతులకు హామీ ఇచ్చిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారు.

## గిరిజనులు కూరగాయల సాగు పై దృష్టి పెట్టాలి

**- కూరగాయలు, ఆకుకూరలతోనే ఆరోగ్యం**

**- కూరగాయల సాగుతో పాటు, రోజు వారి ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు వినియోగించుకోవాలి.**

**- ఐటిడిఏ. ఉట్నూరు ప్రాజెక్ట్ ఉదాన అధికారి (పి హెచ్ ఓ) గుడిమళ్ల సందీప్ కుమార్.**



**అక్షర విజేత నిర్మల్** జిల్లా ఖానాపూర్ మండలం సత్తన్పల్లి రైతువేదిక లో ఆదిమ గిరిజనులకు (పి వి టి జి ) కూరగాయ విత్తనాలు పంపిణి.ఉమ్మాడి జిల్లాలోని రీదిమ గిరిజనులు (పి యు టి సి ) కూరగాయల సాగుపై దృష్టి పెట్టాలని, ఆరోగ్యంగా ఉండటానికి రకుకూరలు, కూరగాయలు రోజం వారి ఆహారం లో తీసుకోవాలని ఐటీడీఏ. ఉట్నూరు ప్రాజెక్ట ఉద్యాన అధికారి (పీహెచ్ఓ) గుడిమళ్ల సందీప్ కుమార్ తెలిపారు.మంగళవారం నాడు నిర్మాల్ ఇల్లా లోని ఖానాపూర్ మూడలం సత్తినీ పల్లి రైతువేదిక లో ఐటీడీఏ ఉట్నూరు అభ్యర్యంలో ఆదిమ గిరిజనులకు (పి యు టి జి ) హైబ్రిడ్ కూరగాయ విత్తనాలు ఉచితంగా పంపిణి చేశారు.ఈ కార్యక్రమాలో సందీప్ కుమార్ మాట్లాడుతూ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూరు ప్రాజెక్టు అధికారిణి (వివో) శ్రీమతి ఖుష్బూ గుప్తా,ఆదేశాలతో) 12 రకాల కూరగాయ విత్తనాలను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.గిరిజనులు వారికి ఉన్న పెరటి లో కానీ, పొలంలో కాని ఈ కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయవచ్చనీ, ప్రధానంగా వారు తమ రోజువారి ఆహారంలో అని వినియోగించు కోవాలని తెలిపారు. కూరగాయలు, ఆకుకూరల్లో మంచి ఆరోగ్యానికి కావల్సిన ఐటిమిన్లు, పోషకాలు, ప్రోటాన్ల ఉంటాయని, అది వ్యాధి నిరోధక శక్తిని పెంచుదామని, ఈ విత్తనాలను ఉపయోగించుకోవాలని కోరారు.

-ఈ కార్యక్రమంలో ఐటీడీఏ. ఉట్నూరు సిబ్బంది పి .శ్యాముల, చందర్, 50 మంది రైతులు, తోటి, కాలాం సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరును నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ సర్వే చేయాలని బూతు లెవల్ అధికారులను ఆదేశించారు.

మంగళవారము జిల్లా కలెక్టరేట్ సమావేశ ము హాలు నుండి డి ఎల్ ఏం టి లు , ఏ ఎల్ ఏం టి లకు ఏర్పాటు చేసిన ట్రైనింగ్ కార్యక్రమం లో మాట్లాడుతూ జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు.

ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితా పై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని అన్నారు.

ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు 100 శాతం వెరిఫికేషన్ మరియు పోలింగ్ స్టేషన్ మార్పు అవసరం ఉంటే చేయాలని అన్నారు.

అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు.

మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. అలాగే ఫారం 6, 6ఏ, 6 బి గురించి వివరించారు.

ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని సూచించారు.

సమావేశంలో ఆర్ డి ఓ వాసుచంద్ర, జిల్లా స్తా యి, అసెంబ్లీ స్తా యి, మాస్టర్ ట్రైనర్స్ , ఎనికల విబాగము సుపరింతెన్డెంట్ నేమత్ అలీ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం



**అక్షర విజేత సిద్దిపేట** మంగళవారం భారీ వర్షాలు, ధరణి సమస్యలు, కొత్త రెవెన్యూ చట్టం, ఎల్ఆర్ఎస్ గూర్చి హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమార్ తో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం నేపద్యంలో వాతావరణ శాఖ రాబోయే ఐదు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ఇచ్చిన నీవేదిక ఆధారంగా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, చిన్న చిన్న సమస్య అయినా అలసత్వం ప్రదర్శించకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా రాష్ట్రస్థాయిలో పరిష్కరించుకోవడానికి అధికార యంత్రాంగం మొత్తం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సూచించారు.

ఆయా జిల్లాలలో ధరణిలో పెండింగ్లో ఉన్న అప్లికేషన్లను త్వరగా పూర్తి చేయాలని, అర్జి ప్రతిధరణి దరఖాస్తు దారులకు తప్పనిసరిగా న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కొత్త రెవెన్యూ చట్టం సంబంధించి జిల్లాలలో పలువురు మేధావులతో అభిప్రాయ సేకరణ తీసుకొని సలహాలు, సూచనలను రెవెన్యూ కార్యదర్శి కి పంపాలని,ధరణి వల్ల ఇబ్బంది ఎదుర్కుంటున్న వారిని దృష్టిలో ఉంచుకుని కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ కి సంభందించిన ప్రక్రియలో జిల్లాలో అన్ని టీం లకు యాప్ యొక్క లాగిన్ ఇచ్చాం. ఈ టిం లలో రెవెన్యూ సిబ్బంది తప్పనిసరి, ప్రక్రియలో సిబ్బంది కొరత ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ల కి సూచించారు. అందరికి న్యాయం చేయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆలోచన అని అన్నారు.

ఈ సమావేశం లో చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రాబోయే 5 రోజుల్లో భారి వర్షసూచన సంభందించి వాతవరణం శాఖ ఎల్లో, రెడ్, ఆరెంజ్ లతో కూడిన మ్యాప్ ను రిలీజ్ చేశారు. దాని ఆధారంగా జిల్లాలో అదికార యంత్రాంగం అప్రమత్తం కావాలని ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులకు ముందస్తు సమాచారం అందించాలి. ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా ప్రభుత్వం అన్ని విధాల తోడ్పాటు అందిస్తు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. ధరణి సమస్యలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో సైతం వేగంగా పూర్తి చేయాలని ఎలాంటి సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు.

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ దేవకిదేవి తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పోలోజు సంతోష్ నియామకం



**అక్షర విజేత: చిగురుమామిడి** చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన పోలోజు సంతోష్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ నియమించారు తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ కు ధన్యవాదాలు తెలియజేశారు తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను నిర్వహిస్తానని భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని యువకుల సమస్యలపై పోరాడుతానని పోలోజు సంతోష్ తెలియజేశారు

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెచ్చగొట్టే విధానాలు సరికావు



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేటలో మూడు రోజులుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న రెచ్చగొట్టే విధానాలు సరికావని సీపీఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ సిద్దిపేట డివిజన్ కమిటీ అభిప్రాయ పడింది. ఈమేరకు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేసింది. సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి కోసం పోటీ పడాల్సింది పోయి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పరం రెచ్చగొట్టే విధంగా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడటం మంచిది కాదంది.

# శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలోని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్,శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,

ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘనంగా స్వాగతం పలికిన అధికారులు ఆలయ నిర్వాహకులు, శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



చేసి మొక్కులు చెల్లించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తదితరులు

## ఈనెల 25 నే వైరా మండల

# ఆర్య వైశ్య సంఘ అధ్యక్షు ని ఎన్నిక



**అక్షర విజేత వైరా :** వైరా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎన్నికల తేదీని ఎన్నికల అధికారి చారు గుండ్ల వెంకట లక్ష్మి నరసింహ రావు ప్రకటించారు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ఆగస్టు 25వ తారీకు ఆదివారం ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ లు స్వీకరిస్తారని రెండు గంటలకు స్క్రూట్ ని అనంతరం లీస్టు ప్రకటిస్తామని తెలిపారు. అదే రోజు మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు నామినేషన్ ఉపసహరణ ఉంటుందని అనంతరం పోటీదారుల లిస్టు ప్రకటిస్తామని ఎన్నికల అధికారి తెలిపారు.నామినేషన్ రుసుమును రూ 2000 రూపాయలుగా నిర్ణయించామని తిరిగి చెల్లించబడదని పేర్కొన్నారు సెప్టెంబర్ ఫస్ట్ తారీకున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. ఎన్నికల అధికారుల డిక్లరేషన్ అనంతరం ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా సూరి గెలుపొందిన అభ్యర్థిని ప్రకటిస్తారని తెలిపారు. ఎన్నికలు పోటీ చేయు అభ్యర్థులు నియమ నిబంధనలో తప్పనిసరిగా పాటించాలని వైరా మండలంలో ఆర్యవైశ్య సంఘం శాశ్వత సభ్యత్వం రెండు సంవత్సరాలు పూర్తి అయి ఉండాలని గతంలో రెండు పర్యాయాలు మండల అధ్యక్షుడిగా పనిచేసిన వారు ఎన్నికల్లో పోటీ చేయటానికి అనర్హులని ఐవిఎఫ్ వామ్ సంస్థల్లో ఏ పదవి కలిగి ఉండరాదని గతంలో ఎప్పుడైనా ఐపిపిటిషన్ చేసిన వారు పోటీకే అన్హరులని నరసింహారావు స్పష్టం చేశారు. ఎన్నికల పర్యవేక్షకులుగా వనమా విశ్వేశ్వరరావు వనమా కిరణ్ కుమార్ నూకల శ్రీనివాసరావు నిర్వహిస్తారని ఎన్నికల అధికారులుగా మహంకాళి వెంకట శ్రీనివాసరావు వంగవీటి రాజశేఖర్ నిర్వహిస్తారని తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమం మా ధ్యేయం

### –వర్కింగ్ జరలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధి తాడూరి కరుణాకర్



**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణలోచేరెందుకు ఆసక్తి చూపుతున్నారని ఆ సంఘం నాయకులు తాడూరు కరుణాకర్, శివనాద్రి ప్రమోద్ కుమార్, టి సత్యనారాయణ తెలిపారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా పట్ల జర్నలిస్టుల్లో కనబడుతున్న ఆదరణ చూసి కుంభకర్ణ నిద్రలో ఉన్న కొన్ని సంఘాల నాయకులు నిద్రలేచి జర్నలిస్టుల చెంతకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల ఐ బి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో కోరుట్ల ప్రెస్ క్లబ్, మన కోరుట్ల ప్రెస్ క్లబ్ లకు చెందిన సుమారు 40 మంది జర్నలిస్టులు డబ్ల్యూజెఐలోచేరెందుకు నిర్ణయించారు. కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆకుల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్ డబ్ల్యూ జే ఐ లో తమ చేరికను ప్రకటించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ నాయకుడు కరుణాకర్ మాట్లాడుతూ ఆరు దశాబ్దాలు జర్నలిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని చెప్పుకుంటున్న సంఘాలు గ్రామీణ జర్నలిస్టుల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు తీసుకురాలేకపోయాయని విమర్శించారు. గ్రామీణ జర్నలిస్టుల వేతన వ్యవస్థ గురించి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు తమ సంపాదకత్వంలో, నేతృత్వంలో ఉన్న పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వేతన వ్యవస్థను ఎందుకు అమలు చేయలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో సంఘాలకు అతీతంగా జర్నలిస్టులందరికీ న్యాయం జరిగే విధంగా సంక్షేమ, ఇతర పథకాల అమలుకు సంబంధించి సమగ్ర విధానం రూపొందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రాష్ట్రంలో సంఘాల గుత్తాధిపత్య ధోరణికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలోని యావత్ జర్నలిస్టులు ఒకే సంఘం గొడుగు నీడలో లేరనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. గ్రామీణ జర్నలిస్టుల వృత్తి భద్రత, ఆరోగ్య బీమా, అక్రిడిటేషన్లు నివేషణ స్థలాల విషయంలో, కలిసి వచ్చే అన్ని సంఘాలతో కలిసి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.అక్రిఫికేషన్ల విషయంలో ఇటీవల రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ప్రభుత్వం గౌరవించాలని, జర్నలిస్టుల అక్రిడేషన్ల విషయంలో మీడియా అకాడమీ పెత్తనానికి స్వస్తిపలకాలని, చిన్న, మధ్య తరహా పత్రికలకు న్యాయం జరిగేలా సమాచార మంత్రిత్వ శాఖ నేరుగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టపెల్లి రమణ, కొండాపురం నటరాజ్, విజయ్ పాటిల్, కత్తి రాజ్ శంకర్, వన తడుపుల నాగరాజ్, గంగాధర్, గుడిసె కొటేస్, కోడూరి,ప్రేమ్, పాత్రికేయులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో మెడికల్ క్యాంపు సందర్శించిన

### –జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి.వెంకటేశ్వరరావు   డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ వి విజయలక్ష్మి

**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డివిజన్ లోని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైరల్ జ్వరాలు వస్తున్నందు వలన, డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మెడికల్ క్యాంపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు,షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వి.విజయలక్ష్మి సందర్శించి అక్కడికి వచ్చిన పేషెంట్లను చెక్ అప్ చేశారు.మెడికల్ క్యాంపులు సందర్శించి ఆ గ్రామంలో ఏ ఏరియాలో ఎక్కువ జ్వరాలు వస్తున్నాయో ఆ ఏరియాలో మెడికల్ క్యాంపులను నిర్వహించవలసిందిగా డాక్టర్ హరికిషన్ కి తెలియజేశారు.అలాగే డెంగు పాజిటివ్ వచ్చిన సరౌండింగ్ హౌసెస్ 100 ఇండ్ల ను హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే చేయించాలని తెలియజేశారు. ఏ ఇంటిలో అయినా జ్వరం వచ్చిన వ్యక్తులను గుర్తించినట్లయితే వారికి వెంటనే చికిత్స చేయాలని తెలియజేశారు.జ్వరం వచ్చిన వారి ఇండ్లలో,ఇంటి చుట్టు ప్రక్కల పైరిత్యం స్ప్రే చేయించాలని డాక్టర్ హరికృష్ణకి సూచించారు.అలాగే కొత్తూరు మున్సిపల్ కమిషనర్ తో



మాట్లాడి సాయం కాలము తిమ్మాపూర్ గ్రామంలో ఫాగింగ్ చేయించాలని చెప్పారు.జ్వరం వచ్చిన వారికి రక్త నమూనాలను సేకరించి,డెంగు పరీక్ష నిర్ధారణ కోసము శాంపిల్స్ ను,కొండాపూర్ ఆసుపత్రికి పంపాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఉదయ్ కిరణ్,డాక్టర్ రామ్ నాయక్,హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, సిహెచ్ఓ నాగేష్,ఏఎన్ఎంలు,ఆశలు,తదితరులు పాల్గొన్నారు...

# వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గ నియామకం



**అక్షర విజేత,మానకొండూరు:** మంగళవారం నియోజకవర్గంలోని మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లు, వైస్ చైర్మన్లుకు పాలకవర్గ సభ్యులకు ఉత్తర్వులు అందించిన మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ. మానకొండూరు నియోజకవర్గంలోని మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతనంగా నియమాకమైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు మానకొండూరు ప్రజా భవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు అందించి పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ..మానకొండూరు నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేడు మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులు ఇవ్వడం జరిగింది. ఇప్పుడు అవకాశం రాని నాయకులకు కార్యకర్తలకు రాబోయే రోజుల్లో ఇతర నామినేటడ్ పదవులు మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కలిపిస్తాం పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు అవకాశం కల్పిస్తాను ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి మరియు పైసలకు పదవులు అమ్ముకొనే నాయకుడిని కాదు ఒక కార్యకర్తను లీడర్ గా తయారు చేయడం నా బాధ్యత ఇప్పుడు చైర్మన్ గా డైరెక్టర్ గా ఎన్నికయిన ప్రతి ఒక్కరు రైతు కుటుంబం నుండి వచ్చినవారే వారికి రైతుల సమస్యలు పూర్తిగా తెలిసిన వారు కాబట్టి నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. మానకొండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా లలితాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ గా రామిడి తిరుమల్ రెడ్డి బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పులి కృష్ణ, వైస్ చైర్మన్ గా చిలివేరు శ్రీనివాస్ రెడ్డి ఇల్లంతకుంట మార్కెట్ చైర్మన్ గా ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఎనగందుల ప్రసాద్ ను నియమించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్న ప్రజా ప్రభుత్వం

### –విలేకరుల సమావేశంలో డాక్టర్ మల్లురవి స్పష్టికరణ

**అక్షర విజేతపెబ్బేర్** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కిశ్రీనివాస్ గౌడ్ ఇంట్లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలోనాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిపాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు దిరి దాదాపుగా 7 నెలల వ్యవదిలోనే దాదాపుగా 6గ్యారెంటీ లను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని BPL కుటుంబాలకు 200 యూనిట్ లకు ఉచిత కరెంటు ను అందిస్తున్నామని దేశ చరిత్ర లోనే మొదటి సారి 2 లక్షలు ,రైతు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వనిదినిరుద్యోగ విద్యార్థులకు జాబ్ క్యాలెండరు వేసి నియామకాలు చేపడుతున్నామని త్వరలోనే పింఛన్లు పెంపు చేస్తామని,ఇందిరమ్మ ఇండ్ల మంజురికి ప్రణాళికలు చేపడుతున్నామని ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు గగ్గోలు పెడుతున్నారని.తమ ప్రభుత్వం చేసే పనుల వాళ్ళ ప్రజల్లో మంచి స్పందన ఉందని, ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వన్ని నిందించడం మానుకోవాలని హితావు పలికారు. ఈ కార్యక్రమం లో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ అక్కి సుశీల, సీనియర్ నాయకులు షేకీల్. దయాకర్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్. కౌన్సిలర్ అక్కమ్మ. పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**-భయాందోళనలో తాండ ప్రజలు.**

**-చర్యలు తీసుకోవాలంటూ ఏఈకి వినతిపత్రం అందజేసిన ప్రజలు.**





**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** చేతులెత్తితే తగిలే ఉన్న విద్యుత్ తీగలతో ప్రజలకే కాకుండా,మూగ జీవాలకు కూడా ప్రాణాపాయం పొంచి ఉండటంతో ప్రజలు భయందోళనకు గురవుతున్నారు. విద్యుత్ వైర్లను సరిచేయాలని కోరుతూ మంగళవారం మండల ఏఈ కి తాండావాసులు వినతిపత్రం అందజేయడం జరిగింది.వివరాల్లోకి వెళితే జిల్లేడు చౌదరిగూడెం మండలం చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలోని వేపకుచ్చ తండా నుంచి జేమ్ల తాండాకు వెళ్లే దారిలో 11 కేవీ విద్యుత్ వైర్లు చేతికి అందేలా కిందికి వేలాడుతున్నాయి. గత మూడు నెలల నుంచి చేతులెత్తితే తగిలే ఈ విద్యుత్ తీగలతో వారికి ప్రాణాపాయం పొంచి ఉందని,కిందికి వేలాడుతున్న వైర్లను సరిచేయాలని లైన్మెన్ రాజేష్ కు చాలాసార్లు చెప్పిన గాని పట్టీ పట్టనట్లుగా ఉన్నారని ఆగ్రహిస్తున్నారు. అంతేకాకుండా గోవుల బండ తాండలో రోడ్లపై స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రాణాలు పోయిన తరువాత సరి చేస్తారా? అని ఆగ్రహిస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి,కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయడంతో పాటు, శిథిలావసక్ చేరుకున్న స్తంభాల స్థానంలో కొత్తవి వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఏ ఈ కి వినతిపత్రం అందించిన వారిలో ఏఐఎస్ఎఫ్. షాద్ నగర్ డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్,రామ్ చరణ్,వినోద్ నాయక్, మాన్య నాయక్,రాహుల్ నాయక్ తదితరులు ఉన్నారు..

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి




**అక్షర విజేత, వైరా :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వా రా విద్యార్థిని విద్యార్థులను భావి భారత పౌరులుగా తయారవుతారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. వైరా, సిపిఎస్ (గుట్ట బడి) పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి అధ్యక్షతన క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు పాలేటి హరి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, వ్రాసుకోవడానికి అవసరమైన రాత సామగ్రి విద్యార్థిని విద్యార్థులకు అందజేస్తూ ఆయన మాట్లాడినారు. క్లబ్ ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రతి విషయాన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు అడిగి తెలుసుకొని అన్నింటిలో ముందుండే విధంగా కష్టపడి చదవాలని కోరినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి మాట్లాడుతూ గతంలో పలు సందర్భాల్లో లయన్స్ క్లబ్ వైరా వారు వివిధ రకాలుగా ఈ పాఠశాలకు ఎంతో ఆప్యాయతతో, ప్రేమతో సేవలందిస్తున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు కొల్ల రాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు కోశాధికారి మరికొంటి రాంగోపాల్ మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, సహాయ కోశాధికారి కట్ల సురేష్ , నాగేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, గృహలక్ష్మి, సునీత, పుష్ప, సైదా విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనినారు.

# పెరటి కోళ్ల పెంపకానికి ప్రోత్సాహకం

**-ఇండిబ్రో పౌల్ట్రీ,నాటుకోళ్ళు,యూనిట్ ను సందర్శించిన డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్,అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంత పేదలకు ఉపాధి మార్గం చూపుతున్నదని అన్నారు.రంగారెడ్డి జిల్లా డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలత,అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్య రావు,జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు బాలరాజు,స్వర్ణ లత. మంగళవారం కేశంపేట మండలంలోని కాకునూర్,కొండారెడ్డి పల్లి శివారు లోని ఇండిబ్రో పౌల్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ లోని నాటుకోళ్ళు,మదర్ యూనిట్,పెరటి కోళ్ళ పెంపకం పిల్లల యూనిట్స్ ను ఏపిఎం భగవంతు ఆధ్వర్యంలో సందర్శించారు.ఇందులో భాగంగా ఈ క్రమంలో గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు, ప్రజలకు నాణ్యమైన పోషకాలు కలిగిన కోడి మాంసం అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు.పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన కల్పిస్తూ,అనువైన జాతి కోడి పిల్లలను సబ్సిడీపై అందిస్తున్నది.తక్కువ కాలంలో ఎదుగుదల,గుడ్ల ఉత్పత్తి ఎక్కువగా వచ్చే మేలు జాతిని ఎంపిక చేసి లబ్ధిదారులకు అందించనుంది. అనంతరం మానసిక, దివ్యాంగుల కేంద్రాన్ని పరిశీలించి,పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా ప్రధానమంత్రి - కుసుమ - స్కీమ్ క్రింద సోలార్ యూనిట్ కొరకు సబ్ స్టేషన్ లో గలా 2 ఏకరాలు ప్రభుత్వ భూమిని.విద్యుత్ ఏఈ ఈశ్వర్ తో కలిసి పరిశీలించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఎం.స్వర్ణ లత, ఇండుబ్రో ఎండీ కోటయ్య,మేనేజర్ రాంబాబుతో పాటు,నర్సింహా,అన్ని మండలాల ఏపియం లు,మండల ఇంచార్జి ఎంపిడిఓ రవిచంద్ర రెడ్డి,ఏఈ నర్సింగ్ రావు,మండల డిఆర్డీఏ ఏపియం భగవంతు,మండల మానసిక దివ్యంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.

# సిద్దిపేట కలెక్టర్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన

**-హుస్నాబాద్ అభివృద్ధికి జరుగుతున్న పనులు తీసుకోవాల్సిన చర్యలపై ఫీల్డ్ విజిట్.**

**-ఉన్నత పాఠశాలలకు సైన్స్ , రోబోటెక్ కంప్యూటర్ ల్యాబ్.**

**-మినీ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి కార్యాచరణ.**

**-హుస్నాబాద్ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేల ప్రణాళిక.**

**-పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశాలు**



**అక్షర విజేత సిద్దిపేట** : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. హుస్నాబాద్ లో ఇప్పటికే నిర్మాణంలో పలు కార్యాలయాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలుర ,బాలికల పాఠశాల ను సందర్శించారు. ఆ పాఠశాల లో కలెక్టర్ మను చౌదరి ప్రోద్బలంతో ఇన్ఫినిటీ విద్యా ఫౌండేషన్ , నిర్మన్.ఓఆర్జి సంస్థలు సైన్స్ , రోబోటిక్ కంప్యూటర్ ల్యాబ్ లు ఒక్కో ల్యాబ్ 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్నాయి. అక్కడ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తుతం ఉన్న సైన్స్ ,కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించారు. అధునాతన ల్యాబ్ లో వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవలే ఈ పాఠశాల వజ్రోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాలకు ప్రత్యేక నిధులు మరింత అభివృద్ధి చేయాలని మంత్రి భావిస్తున్నారు. అక్కడే ఉన్న జూనియర్ కాలేజి కి వెళ్లి అక్కడ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. జూనియర్ కాలేజి లో ఉన్న విద్యార్థుల సంఖ్య ,అధ్యాపకుల సంఖ్య ఎంత అక్కడ ఉన్న కోర్స్ లు ,భవిష్యత్ లో విద్యార్థులకు ఉపయోగపడే ఒకేషనల్ కోర్సు లు అక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని విద్యార్థులు , తల్లిదండ్రులలో వచ్చే వారంలో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. హుస్నాబాద్ లో ప్రభుత్వ స్కూల్ లు ,కాలేజీలు ,హాస్పిటల్ లో ఎక్కడ కూడా పిచ్చి మొక్కలు లేకుండా శానిటేషన్ నీట్ గా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ లో శిల్పారామం తో రవీంద్ర భారతి లాంటి ఆడిటోరియం నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు.

పశు వైద్యశాల మురికిగా ఉండడంతో దానిని శుభ్రపరచాలని సూచించారు. అన్ని కాలేజీలు , స్కూల్ లు ,లైబ్రరీ ,సెట్విన్ శిక్షణ కేంద్రానికి అందుబాటులో ఉండే ప్రదేశంలో మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సూచించారు. హుస్నాబాద్ లో ఉన్న మిని స్టేడియం ఉపయోగంలోకి తీసుకురావాలని జిల్లా క్రీడా అధికారులను ఆదేశించారు. మినీ స్టేడియం పక్కన ఉన్న మోడల్ స్కూల్,డిగ్రీ కాలేజి ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,జూనియర్ కాలేజి విద్యార్థులు అందులో ఆటలు అడుకునేల తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. మినీ స్టేడియంలో పెద్ద స్విమ్మింగ్ పూల్ నిర్మాణం తో పాటు పుట్ బాల్ కోర్టు ఏర్పాటు చేయాలని సెప్టెంబర్ 20 వ తేది లోపు దానిని ప్రారంభించుకునేల చర్యలు తీసుకోవాలన్నారు. అదే గ్రౌండ్ లో. కబడ్డీ ,కోకో ,వాలీబాల్ కోర్టు లు ఏర్పాటు చేయాలని సూచించారు. హుస్నాబాద్ లో ఉన్న మెడల్స్ పొందిన క్రీడాకారులతో ఒక కమిటీ నీ ఏర్పాటు చేసి భవిష్యత్ లో నియోజకవర్గాన్ని క్రీడా హబ్ గా మార్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

అనంతరం నిర్మాణంలో ఉన్న స్మశాన వాటిక ను పరిశీలించారు. పనులు ఎక్కడి వరకు వచ్చాయి ఎప్పటి నుండి వినియోగంలోకి తీసుకొస్తున్నారని ఆరా తీశారు. హుస్నాబాద్ కి ఇచ్చిన హామీ మేరకు మెడికల్ కాలేజి తీసుకొస్తామని చౌటుపల్లి లో మెడికల్ కాలేజి కోసం సేకరించిన స్థలాన్ని పరిశీలించారు. మున్సిపాలిటీ నుండి వచ్చే సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల సైక్లింగ్ ప్లాంట్ ను పరిశీలించారు. దాని ద్వారా గ్యాస్ తో పాటు ఎరువులు కూడా లభిస్తాయని దాని పనితీరును అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు వివరించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు నుండి వాటర్ లికవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు.దానికి మరమత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దాంతో పాటు పశువుల అంగడి పక్కన ఉన్న స్థలంలో చేప పిల్లల పెంపకానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు .

హుస్నాబాద్ లో నిర్మితమవుతున్న వెజ్ ,నాన్ వెజ్ భవన నిర్మాణాలకు పరిశీలించారు. భవన నిర్మాణల ఆలస్యానికి గల కారణాలపై ఆరా తీశారు. అదే భవనం లో ఫ్లవర్స్ , ఫ్రూట్ మార్కెట్ లు కూడా రానుండడంతో భవన విస్తీర్ణం , దాని అంచనా విలువ తదితర అంశాలపై వివరాలతో రావాలని అధికారులకు ఆదేశాలు. ఇప్పటికే రైతు బజార్ పుర్తైనందున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను పరిశీలించారు. అందులో ఉన్న షాపులు ఎన్ని కిరాయకు వెళ్ళాయి.ఇంకా ఎన్ని ఖాళీగా ఉన్నాయి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం హుస్నాబాద్ చౌరస్తాలో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తో కలిసి చాయ్ తాగుతూ ప్రజలతో ముచ్చటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎంత వరకు వరిస్తున్నాయి.. ఎవరికైనా సమస్య ఉంటే అధికారులను కలవాలని సూచించారు.

కార్యక్రమంలో సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న , కౌన్సిలర్లు, ఆర్డీవో శ్రీరామూర్తి,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ,సింగిల్ విండో చైర్మన్ బొలిషెట్టి శివయ్య ,లింగమూర్తి ఇతర ముఖ్య నాయకులు

# చంద్రగూడెం గ్రామాభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు



**అక్షర విజేత మైలవరం ప్రతినిధి** ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,చంద్రగూడెం గ్రామాభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు చేశామని, గ్రామంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా మిగిలిపోయిన ఇళ్లస్థలాల సమస్యకు త్వరలోనే పరిష్కారం లభిస్తుందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు స్పష్టం చేశారు. ఈ మేరకు మంత్రి కొలుసు పార్థసారథి తో చర్చించినట్లు వెల్లడించారు.మైలవరం మండలం చంద్రగూడెం గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు కి ఎన్డీఏ కూటమి ఘన స్వాగతం పలికారు. భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు కి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ముందుగా దివంగత వంగవీటి మోహన్ రంగా, ఎన్టీఆర్ విగ్రహాలకు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ సెప్టెంబర్ నాటికి గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. ఇంటింటికి నీటికుళాయిల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు 10 శాతం కూడా గత ప్రభుత్వం విడుదల చేయని కారణంగా కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ పథకాన్ని ఏపీలో సద్వినియోగం చేసుకోలేకపోయామన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఇంటింటికి నీటి కుళాయి పథకం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. రాబోయే రోజుల్లో అందరి ఇళ్లకు నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు. చంద్రగూడెం గ్రామంలో సుమారు 450 మందికి పైగా ఇళ్లస్థలాలను ఇవ్వాల్సి వుందన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 3 సెంట్ల చొప్పున దాదాపు 18 ఎకరాల భూమిని సేకరించాలన్నారు. గృహ నిర్మాణ వ్యయాన్ని కూడా పెంచి ఇచ్చేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్రమోదీ ఆశీస్సులతో ఏపీ అభివృద్ధి సాధ్యమన్నారు. స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపట్నంలో అస్తవ్యస్త పార్కింగ్ పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు



అక్షర విజేత గోపాలపట్నం:: అభివృద్ధి చెందుతున్న మహానగరాలలో విశాఖ ఒకటి, ఇటువంటి మహానగరంలో జనాభా పెరగడంతో పాటుగా వాహనాల వినియోగం కూడా పెరుగుతూ వస్తుంది, ఈ నేపథ్యంలో నగరంలో ప్రధాన కూడళ్ళలో ట్రాఫిక్ నియంత్రణ చేయడం పోలీసులకు సవాళ్లతో కూడుకున్న విషయమె, ఒకప్పుడు నగర శివారు ప్రాంతమైనటువంటి గోపాలపట్నం నేడు పలు రకాలుగా అభివృద్ధి చెంది నగరానికి తలమానికంగా మారింది, ఇటువంటి తరుణంలో గోపాలపట్నం ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నియంత్రణ అన్నది ప్రధాన సమస్యగా మారింది,గోపాలపట్నం ప్రధాన రహదారి నుంచి కొత్తపాలెం, చంద్రనగర్, ఎల్లపువానిపాలెం, నరవ వెళ్లే లింకు రోడ్లు అంటే హై స్కూల్ డౌన్, హైమావతి హాస్పిటల్ డౌన్, సింహాచలం రైల్వే స్టేషన్ రోడ్డు, రైతు బజారు నుంచి శ్రీను బాబు నగర్ మీదుగా కొత్తపాలెం,ఎల్లపువానిపాలెం వెళ్లే రోడ్లు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఉంటున్నాయి, రహదారులకు అడ్డంగా వాహనాలు అస్తవ్యస్తంగా పార్కింగ్ చేయడంతో ఆ రహదారి మీదుగా ప్రయాణించే వాహన చోదకులకు, పాద చారులకు అవస్థలు తప్పడం లేదు, ఒక్కొక్కసారి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి, ఇటువంటి సమస్యలను ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోకుండా ప్రధానంగా డ్రంక్ అండ్ డ్రైవ్ అంటూ ఈ సమస్య పైన దృష్టి సారించి ఆదాయం సమకూర్చుకునే పనిలో నిమఘ్నమవుతున్నారు, ఇటువంటి అస్తవ్యస్త పార్కింగ్ ల వలన నిత్యం ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడవలసిన బాధ్యత ట్రాఫిక్ పోలీసులపై ఉందని, ఇకనైనా ప్రధాన కూడల్ల లోనూ, షాపింగ్ మాల్స్ ముందు అస్తవ్యస్త పార్కింగ్ ను నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుచున్నారు.

# ఎల్ఆర్ఎస్ నమోదును పరిశీలించిన అదనపు కలెక్టర్

అక్షర విజేత సిద్దిపేట ఖాళీ స్థలం కొనుగోలు చేసిన వారు 2020 సంవత్సరంలో వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఆన్లైన్ లో నమోదు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎల్ఆర్ఎస్ ఇన్స్పెక్షన్ యాప్ విధానాన్ని అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్, మున్సిపల్ కమిషనర్ ప్రేరణ తో కలిసి ఎల్ఆర్ఎస్ ల్యాండ్ రెగ్యులరైజేశన్ స్కీం దరఖాస్తును నేరుగా ఫీల్డ్ మీదకు వెళ్లి ఆన్లైన్ లో దరఖాస్తు దారిని స్థలం వివరాలను ఎల్ఆర్ఎస్ ఇన్స్పెక్షన్ యాప్ లో నమోదు చేయు విధానం పరిశీలించారు.

అందులో భాగంగా టీచర్స్ కాలనీలో బూసాని శ్రీనివాస్ ధరకాస్తు దారుని స్థలం వివరాలను అనగా లేయవుట్ డాక్యుమెంట్స్, ఒనర్షిప్ డాక్యుమెంట్, ఈ సి, స్థలం ఫోటోలు, స్థలం లొకేషన్ వంటి తదితర వివరాలను ఎల్ ఆర్ ఎస్ ఇన్స్పెక్షన్ యాప్ లో నమోదు చేయటాన్ని పరిశీలించారు. వారి వెంట నస్రీన్ భాను, దేవరాజు టి పి ఓ తహసీల్దార్ కార్యాలయం & ఇరిగేషన్ ఇతర అధికారులు ఉన్నారు.

అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగ్రవాల్ జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, డివిజనల్ పంచాయతీ అధికారి మల్లికార్జున్, ఎంపీడీవో, ఎంపీవో, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ సిబ్బందితో కలిసి సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పంచాయతీలో స్థలం వివరాలను ఎల్ఆర్ఎస్ ఇన్స్పెక్షన్ యాప్ లో నమోదు చేయు విధానం పరిశీలించారు.



# మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సొసైటీ వైస్ చైర్మన్, అజయ్ ప్రసాద్ ,సొసైటీ డైరెక్టర్, శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత, తాండూరు తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం రోజు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, శంకర్ రెడ్డి, సందర్శించడం జరిగింది ఆస్పత్రి లోపల మంచినీటి సమస్య,వాటర్ ఫిల్టర్ రిపేరింగ్ టాయిలెట్స్, రూమ్లలో కిటికీలు డోర్స్, ఎలక్ట్రికల్ గురించిఇవన్నీ సమస్యలు ఉన్నాయని, అక్కడున్న డాక్టర్స్, నర్స్, సమస్యల ఒక లిస్టు ఇవ్వడం జరిగింది, రూములలో తిరుగుతూ ఏ ప్రాబ్లం ఉన్నాయని చూడడం జరిగింది, ఈ సందర్భంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆస్పత్రి లోపల ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో మాట్లాడి వెంటనే ఇవి చేయిస్తామని ఎలక్ట్రికల్, కార్పెంటర్, వాటర్, సంబంధించిన వారికి అక్కడనుండి ఫోన్లో మాట్లాడి పిలిపించి కిటికీలు డోర్స్ అని చేయాలని తెలపడం జరిగింది , ఇక్కడ ఏం ప్రాబ్లం వచ్చిన మేము బషీరాబాద్ లోని ఉంటాం మాకు ఫోన్ చేసి చెప్పండి సాధ్యమైనంతవరకు ఇట్టి మైనర్ పనులన్నీ చేయిస్తామనిఅన్నారు. ఇక్కడ కర్ణాటక లాస్ట్ బార్డర్ లేబర్ ఏరియా నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు మంచి వైద్యం చేయాలని అన్నారు డాక్టర్స్ నర్స్ లు అనుభవం ఉన్న వాళ్ళు ఉన్నారు మంచి సేవలు అందించాలని ఆస్పత్రి లోపల ఏవైనా చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే ఇక్కడున్న ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, స్టాఫ్ నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్ పెరేడ్ కార్యక్రమం

అక్షర విజేత సిద్దిపేట పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను త్వరలో పునరుద్ధరిస్తామని తెలిపారు. వాహనదారులు కూడా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రధాన కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఎలా చూపించాలి ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా ఎలా వాహనాలు పంపించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్స్ పెరేడ్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ట్రాఫిక్ సిబ్బందికి ఐదు రోజులపాటు ట్రాఫిక్ సిగ్నల్స్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎక్కడ ట్రాఫిక్ జామ్ అయిన వెంటనే కమ్యూనికేషన్ సెట్ ద్వారా ట్రాఫిక్ విధుల్లో ఉండే సిబ్బందికి మరియు అధికారులకు తెలియపరచాలని సూచించారు.



# కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు డాక్టర్ స్వామినాథ్



అక్షర విజేత ,తాండూరు తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండల కేంద్రంలో నీ మంగళవారం కస్తూర్బాయ్ గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు డాక్టర్ స్వామినాథ్ నిర్వహించారు.

ఈ ఈ సందర్భంగా డాక్టర్ స్వామినాథ్ , మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టినటువంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఈ సంవత్సరం కంటి పరీక్షలు అద్దాలు అందించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా డిఎంహెచ్ఓ, డిప్యూటీ డిఎంహెచ్వో, డిఇఓ ఆదేశాల అనుసారంగా బషీరాబాద్ మండల కేంద్రంలో కస్తూర్బాయ్ బాలికల విద్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆర్ బి ఎస్ కె టీం తో కలిసి కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది మొత్తం పిల్లలు 229 మంది విద్యార్థులను పరీక్షలు చేయగా పదిమంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించాం వారికి ప్రభుత్వం నుండి కంటి అద్దాలు ఉచిత అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన కమిషనర

అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ ప్రేరణ.చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు ని నేడు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

## మరికల్ మండల నాయకుల

# ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు.

అక్షర విజేత /మరికల్/ ధన్వాడ: నారాయణపేట జిల్లా ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మరికల్ మండలం కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మరికల్ మండల నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

-మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్



అక్షర విజేత మరిపెడ:- భారతదేశ ఆరువ ప్రధాన మంత్రిగా సేవలందించిన స్వర్గీయ రాజీవ్ గాంధీ చిరస్మరనీయులని కొనియాడారు మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్, ఆయన ఆధ్వర్యంలో రాజీవ్ గాంధి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలిక మ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితా మహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు, శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుగులోత్ రవి నాయక్ మండల యువ నాయకులు కుడితి నరసింహ రెడ్డి, మండల మున్సిపల్ నాయకులు బోర గంగయ్య, కొంపెల్లి సురేందర్ రెడ్డి, 9 వ వార్డు ఇంచార్జి కారంపూడి ఉపేందర్, అలువాల ఉపేందర్, గుండగాని వెంకన్న, సుధాకర్ నాయక్, దేవరశెట్టి కృష్ణమూర్తి, దేవరశెట్టి లక్ష్మీనారాయణ,బుర్ర నవీన్ యాదవ్, సిహెచ్ .సాయి బాబా,బానోత్ మహేష్, జాటోత్ రమేష్,వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com